స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 313 :: హైదరాబాద్ శనివారం 2 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101539

రేడియోలో ఎన్నికల ప్రచారం నిబంధనలు

న్యూఢిల్లీ, డిసెం 1: గత ఎన్నికలలో ఆయా పార్టీలకు పోలైన ఓట్లు, అవి నిలిపిన అభ్యర్థుల సంఖ్య ఆధారంగా యీసారి రేడియో ద్వారా ఎన్నికల ప్రచారావకాశాలకు వివరాలను చీఫ్ ఎన్నికల కమిషనర్ తయారు చేసేందుకు నేడు 11 న రాజకీయ పక్షాలతో జరిగిన సంప్రదింపులలో ఆమోదింపబడింది. ఊరేగింపులు, నినాదాలు మున్నగు వాటికై ఒక నైతిక నిబంధనావళి తయారు కాగలదు కూడా. కేంద్రంలోను, రాష్ట్రాల స్థాయిలోను ఇందుకు కమిటీ లేర్పడుతాయి. ఈ ప్రచార ప్రసారాలు జనవరి 20 నుండి ఫిబ్రవరి 15 వరకు జరుపబడగలవు. ముందు సెన్సారింగ్ ఉండదు.

సమితిలో చైనాసభ్యత్వంపై చర్చ ప్రారంభం

న్యూయార్క్, డిసెం 1: ఐక్యరాజ్యసమితి చరిత్రలో మొట్టమొదటి సారిగా నేడు సమితిలో కమ్యూనిస్టు చైనా కు సభ్యత్వం ఉండాలా లేక కుమింగ్‌టాంగ్ చైనా అన్న సమస్య చర్చకు తీసుకోబడింది. కమ్యూనిస్టుచైనా సభ్యత్వాన్ని కోరేట్లయితే అందుకు సమితిలో మూడింట రెండు వంతులు మెజార్టీ అవసరమని అమెరికా మరి నాలుగు రాజ్యాలూ ఒక తీర్మానం ప్రతిపాదించాయి. రష్యా ప్రతినిధి లోంగ్ ప్రస్తుతానికి కుమింగ్‌టాంగ్ ప్రతినిధి జవాబివ్వడానికి లేవగానే రష్యా, ఉక్రెనియన్ ప్రతినిధి వర్గాలు వాకౌట్ జరిపాయి.

పోర్చుగల్ చర్యలకు తగుజవాబు ఇచ్చేతరుణం వచ్చింది



త్వరలో వరంగల్, విశాఖ పట్నాల్లో టూరిస్ట్ సర్వీసులు

'మనోరమ' నాగార్జునసాగర్ సర్వీసుకు మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రారంభోత్సవం

(మా విలేఖరి) హైదరాబాదు, డిసెంబర్ 1

మన దేశములో విజ్ఞానయాత్రికులు యిటీవలే సర్వీసులన్నిటిలోకి అతిచవుకరేటుపై నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జునకొండ త్రవ్వకాల ప్రాంత పర్యటనకు రాష్ట్ర సమాచారశాఖ రేపు ఆదివారము నుండి ప్రారంభించనున్న "మనోరమ" సర్వీసును నేడు రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ పి. రంగారెడ్డి లాంఛనప్రాయంగా ప్రారంభించారు.

నేటి ఉదయము ఈ ప్రారంభ పర్యటనలో స్థానిక పత్రికాప్రతినిధులు వెళ్ళి ఈ రాత్రికి తిరిగి వచ్చారు.

మద్రాసు, మైసూరు రాష్ట్రాల్లో వలె మన రాష్ట్రములో కూడా కొన్ని కొన్ని జిల్లాలకుకలిపి టూరిస్టు సర్వీసుల్ని ఏర్పాటుచేయడము అభినందనీయమని ఇందుకు ప్రయివేటు బస్సు యజమానులనయినా ప్రోత్సహించవచ్చునని నేడు మనోరమ నాగార్జునసాగర్ సర్వీసును ప్రారంభిస్తూ మంత్రి శ్రీ రంగారెడ్డి సూచించారు. నాగార్జునసాగర్ సమీపానగల ఎత్తిపోతల జల పాతము ప్రాంతాన్ని టూరిస్టు కేంద్రముగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్రలూథర్ స్వాగతమిస్తూ త్వరలో విశాఖపట్టణములోనూ వరంగల్ లోనూ టూరిస్టు సర్వీసు ప్రారంభము కానున్నట్లు తెలిపారు. వరంగల్ సర్వీసులో పాకాల, రామప్ప, వెయ్యిస్తంభాలగుడి, వరంగల్ కోట (మొత్తము 120 మైళ్ళు. 7 ఛార్జీ) చూపించబడుతాయనీ, విశాఖపట్నం సర్వీసులో కాల్ చెక్స్, బీచ్, యూనివర్సిటీ, నౌకా నిర్మాణ కేంద్రము, సింహాచలం చూపబడగలవనీ తెలుస్తున్నది. భీమిలి పట్నాన్ని మంచి టూరిస్టు విశ్రాంతి కేంద్రంగా రూపొందించాలని కూడా తలపోస్తున్నట్లు శ్రీ లూథర్ తెలిపారు.

మనోరమ నాగార్జునసాగర్ సర్వీసు ప్రతి ఆదివారము (రు. 14- మొత్తము 240 మైళ్ళు) నిర్వహించబడుతుంది.. టూరిస్టులకు భోజనము, తేనీటి వసతులు కూడా సమాచార విభాగము ఏర్పాటు చేసింది. వీటికి అదనపు ఛార్జీ ఉండదు.

ప్రొ॥ కబీర్ కుజనసంఘ కమ్యూనిస్టు అభ్యర్థుల పోటీ

కలకత్తా, డిసెం 1

రానున్న జనరల్ యెన్నికలలో ఐషిర్ హాత్ లో కనకశాని యోజకవర్గ నుండి భారతీయ జనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ దేవప్రసాద్ ఘోష్ పోటీ చేయుటకు నిర్ణయించారు ఈ నియోజకవర్గంనుండి కేంద్రసాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ (కాంగ్రెస్), శ్రీ అబ్దుల్ రజ్జాక్ ఖాన్ (కమ్యూ) పోటీ చేస్తారని ఇదివరకే ప్రకటించబడి ది

సాధుసుబ్రహ్మణ్యం పరిస్థితి

దీక్షావిరమణకై స్పీకర్ విజ్ఞప్తి

(మా.వి)

నిజామాబాద్, డిసెంబర్ 1

తెలంగాణాలో కూడా మద్యనిషేధాన్ని అమలుపరచాలని కోటగిరి (నిజామాబాదు) లో ఆమరణ దీక్ష వహించిన నర్సోదయ నాయకుడు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం పరిస్థితి మరికొంత దిగజారిపోయింది దీక్షనారంభించి నేటికి 10 రోజులైంది.

నేడు ఆయనను పరీక్షించిన డాక్టర్లు కదలవద్దని సలహాయిచ్చారు. గత రాత్రి ఆయన రెండు గంటలు మాత్రమే నిద్రించగలిగారు. ఈరోజు నిజామాబాద్ పరిషత్ అధ్యక్షులు, కాంగ్రెస్ అధ్యక్షులు, ఛార్జ్ సేవక్ సమాజ్ కన్వీనర్ ఆయనతోకలిసి చర్చించారు. ఆసందర్భమున ఆయన మద్యనిషేధము అమలుజరుగనంతవరకు దీక్షను విరమించేదిలేదని స్పష్టపరచారు. రెండు సంవత్సరాలనుండి చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసి విఫలుడనై తుదకు ఈ దీక్షకుద్యమించా. జన్నిటికి బాధ్యత ప్రభుత్వానిదే బాధ్యుడని ఆయన తెలిపివేశారు.

ఇది ఇలా వుండగా భింగల్ సమితి పరిధిలోని కొన్ని దొంగ కల్లాయి బట్టీలను పంచాయత్ కమిటీలు జప్తు చేయుట జరంభించినవి.

శ్రీ సుబ్రహ్మణ్యాన్ని నిరశనదీక్ష విరమించవలసిందిగా స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఒక విజ్ఞప్తి చేశారు. మద్యనిషేధ సమస్య శాంతి వాతావరణంలో పరిశీలింపబడాలనీ కొత్త శాసనసభ కొత్త ప్రభుత్వము చేపట్టవలసిన విషయమనీ తానుసాధ్యమైన సాయంచేస్తానని కూడా శ్రీ కాళేశ్వరరావు తమ విజ్ఞప్తిలో తెలిపారు.

అలహాబాదు బహిరంగసభలో శ్రీ నెహ్రూ ప్రకటన

నేడు ఎన్నికలు ఒక సమస్యకాదు, ప్రణాళిక, జాతీయైక్యతలు ముఖ్యమని హితవు

అలహాబాద్, డిసెంబర్ 1

భారత భూభాగమైన గోవాను శాంతియుత సంప్రదింపుల ద్వారా రాబట్టుకుందామని గత 12 సంవత్సరాలుగా వేచి ఉన్న భారతదేశం ఇప్పుడు పోర్చుగీసు వారి చర్యలనుచూసి ఇక సహించజాలదనీ సరైనతరుణంలో తగుజవాబివ్వడానికి అనువైన ఏర్పాట్లు చేయవలసిఉంటుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శాంతికోసం ఎంతగా ప్రయత్నించేదేశమైనప్పటికీ భారతదేశం తన భూభాగంమీద బాడిచేసినవారిని ఎదిరించకుండా కూర్చోదని కూడా శ్రీ నెహ్రూ తెలిపారు. పాకిస్థాన్ తోకూడా స్నేహంగా ఉండదలిచినా పాకిస్థాన్ అనుగుణంగాలేదు. స్నేహాన్నిలోకడం బలహీనతగా భావించరాదు అని ఆయన హెచ్చరించారు. చైనా తోకూడా సంప్రదింపులకు సిద్ధమే అని కూడా ఆయనఅన్నారు, సంప్రదింపులకు పూనుకోడమంటే గట్టి చర్యచేపట్టకపోవడం కాదు, మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు, కాని తలవంచలేదు. సంప్రదింపులకు సిద్ధపడడం సుస్థిరశక్తిని తెలుపగలదన్నారు.

ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ ఢిల్లీనుండి నేడిచటికి వచ్చారు.

కాంగ్రెసుకార్యకర్తలకు హితవు

నేడాయన కాంగ్రెసు కార్యకర్తల సభలోకూడా ప్రసంగిస్తూపోర్చుగీస్-చైనా-పాకిస్థాన్ లతో వివాదాలు ఇతర అభివృద్ధిసమస్యలు, ఎన్నో ఉన్న యీతరుణంలో వాటి నెదుర్కొనే శక్తి కూర్చుకోవాలిగాని నినాదాలు విభేధాలతో సతమతంకారాదన్నారు, ఎన్నికలోక సమస్యగాతామ భావించడంలేదనీ కాంగ్రెసు విజయంపొందితీరుతుందనీ శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు. కాంగ్రెసు టికెట్లు కొన్ని ఢిల్లీదాకావడిరావడం మంచిదికాదనీ అభ్యర్థిగా ఎన్నిక కాకపోయినా దేశసేవకు అనేక రంగాలున్నాయని గుర్తించాలనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారు, జాతిముందున్న అనేక సమస్యలు పంచవర్షప్రణాళిక, సమైక్యతా సాధన అని ఆయన అన్నారు.

నేడు జాబితా వెల్వడే సూచన: ఇంకా 60 సీట్లు తేలని స్థితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

ఆంధ్రజాబితాను పూర్తిగా సి. ఇ. సి రేపు ప్రకటిస్తుందని తెలుస్తున్నది. నేటికి ఇంకా 54 అసెంబ్లీ, 6 లోకసభ స్థానాల స్థిరీకరణమిగిలిపోయింది. కాగా వాటినిఇక్కడవున్న ఆంధ్రనాయకులతోసంప్రదించికాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి తేల్చగలరట.

స్త్రీలకు, అల్పసంఖ్యాకులకు అధిక స్థానాలు కల్పిస్తారట

పార్లమెంటు జాబితా దాదాపు పూర్తిఅయిందని ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం 1

ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు స్థానాలన్నిటికీ అభ్యర్థుల ఎంపికను కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘంపూర్తిచేసిందని ఢిల్లీనుండి నేడిచటికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి నేడు బొంబాయికి తిరిగి పోవాల్సి ఉండినందున ఆయన సౌకర్యార్థం మహారాష్ట్ర జాబితాను చేపట్టి ఆంధ్రజాబితాను వాయిదా వేయాల్సి వచ్చిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు మహారాష్ట్రజాబితా పూర్తియగుటతో ఆంధ్ర జాబితా చేపట్టబడుతుందట. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు, రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ పళ్లంరాజు యింకా ఢిల్లీలోనే ఉన్నారు. వారు డిసెంబరు 4 న ఇచటికి రాగలరని ఆర్థికమంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ తుది జాబితాలో మహిళలకు, అల్పసంఖ్యాక వర్గాలకు అధిక స్థానాలు కేటాయించబడుతాయని అధికారవర్గాలు తెలిసింది. అసలు జాబితాలో మహిళలకు 15 స్థానాలు మాత్రమే కేటాయించబడినవి కేంద్ర రక్షణ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మొదట శాసనసభకు టికెటు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకున్న తరువాత పార్లమెంటుకే పోటీచేస్తానన్నందున గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి టికెటు ఈయబడిందట. క్రైస్తవులప్రతినిధి టి.ఎస్. పాలస్‌కు గుంటూరు జిల్లా ఒంగోలు పార్లమెంటు స్థానం కేటాయించబడినది.

మరో 2 లక్షల టన్నుల పంచదార

ఓపెన్ మార్కెట్‌లో విక్రయించుటకు విడుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఫ్యాక్టరీలు ఓపెన్ మార్కెట్‌లో అమ్మేందుకై భారత ప్రభుత్వం మరో 2 లక్షల టన్నుల పంచదారను విడుదలచేసిందని పంచదార, వనస్పతిరెక్టిఫైడ్ మండి నేడిచట ఒక ప్రకటన వెలువరించబడింది.

గోవా సరిహద్దులలో తీవ్రత

బెల్గాం, డిసెంబర్ 1

రెండు వేలమంది పోర్చుగీసు సైనికులు నిన్న రాగా వారిని గోవాలోని మాప్యుకాలో నిలిపారనీ దయ్యూకు 2 పోర్చుగీసు నౌకలు చేరాయనీ బెల్గాం నుండి కాజావార్త. 17 మైళ్ళ సరిహద్దు పొడవునా భారత ప్రభుత్వము రిజర్వు పోలీసు దళాల్ని నిలిపిందట కూడా.

కువైత్ కు సభ్యత్వ మీయగూడదని రష్యా వీటో

అది స్వతంత్ర ప్రతిపత్తి కలిగినది కాదని ఆక్షేపణ

న్యూయార్కు, డిసెంబర్ 1

మాజీ బ్రిటిష్ ప్రొటెక్టరేట్ కువైత్ స్వతంత్ర ప్రతిపత్తి కల దేశము కాదని, అది బ్రిటన్ పై ఆధారపడిన దేశమని, కనుక ఐక్యరాజ్యసమితి సభ్యత్వమీయుటకు వీలులేదని రష్యా నిన్న వీటో చేసింది.

కువైత్ బ్రిటన్ పై ఆధారపడియున్నందున అది అరబ్ రాష్ట్రాలపై దురాక్రమణ జరుపుటకు సైన్యాలను బ్రిటన్ అంపుచున్నదని, దానికి సమితి సభ్యత్వ మిచ్చిన అరబ్ అంతర్ వివాదాలు పెరుగుతాయని, కనుక సభ్యత్వ సమస్యను వాయిదా వేయాలని భద్రతామండలిలో మండలి రష్యా ప్రెసిడెంటు వలేరియన్ జోరిన్ చెప్పాడు. ఆ తరువాత వీటోచేశాడు. భద్రతామండలిలో రష్యా ఈహక్కు నుపయోగించుట ఇదిరెండవపర్యాయం.

కువైత్ తమ దేశాంతర్భాగమనుకున్నట్టి ఇరాక్ ప్రతినిధి డా॥ అడ్నాన్ పచాచి రష్యాప్రతినిధిని బలపరచాడు. కువైత్ స్వతంత్రించినపుడు సహాయపడతామని బ్రిటన్ పెక్కు హామీలు చెందుకిచ్చిందో తెలుపాలని పచాచి కోరాడు.

కువైత్ కు సభ్యత్వ మీయాలని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించగా బ్రిటన్ ప్రతినిధి బలపరచుతూ ఇరాక్ ఆరోపణలు నిరాధారాలని, రష్యా ప్రతినిధి ప్రకటన అసాధారణముగా యుందని అన్నాడు.

కువైత్ సభ్యత్వాన్ని వాయిదా వేయాలని సోవియట్ ప్రతిపాదించిన తీర్మానానికి స్వంత ఓటు ఒక్క టే లభించింది మిగతా 10 మంది సభ్యులు ఓటు చేయలేదు. ఆతరువాత కువైత్ దరఖాస్తును అంగీకరించుటకు 10 మంది సమ్మతి తెలిపారు. సోవియట్ వ్యతిరేకముగా ఓటు చేసింది. భద్రతామండలిలోని 5 అగ్రరాజ్యాలకు వీటో హక్కు ఉండి గనుక రష్యా ఓటు వీటోగా మారింది.

గగారిన్ కాన్సూర్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

వ్యోమగామి మేజర్ యూరి గగారిన్ నేడిచటనుండి లఖ్నోకువెళ్ళారు ఆయనతోపాటు ఆయనభార్య వెరా టిట్టోవ్ దంపతులు మరికొందరు వెళ్ళారు. విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధి, ప్రొ॥ హుమాయూన్ కబీర్ తదితరులు వీడ్కోలు నిచ్చారు.

డిసెంబర్ 15 నుండి రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

రాజ్యసభ సమావేశం డిసెంబర్ 15 నుండి వాయిదా వేయబడుతుందని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు ప్రకటించారు. మొదటి కార్యక్రమ ప్రకారం డిసెంబర్ 22 న వాయిదా పడాల్సివుండింది. కాని ప్రభుత్వము అధిక బిల్లులను చేపట్టుట లేనందున ఒక వారం ముందే వాయిదావేయుట జరుగుతుందని ఆయన చెప్పారు.

నాన్‌న్యూక్లియరుక్లబ్ ఏర్పాటుకవకాశాలు

విచారించేందుకై యుధాంతును కోరుతూ 32 సమితి తీర్మానం

నూయార్కు, డిసెం 1

నాన్ న్యూక్లియర్ క్లబ్‌ను యేర్పాటుచేయుటకు ఉన్న అవకాశాలను విచారించుటకు ఐక్యరాజ్య సమితి ప్రధాన రాజకీయ సంఘం తీర్మానించింది.

స్వీడన్ ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలముగా 57, ప్రతికూలముగా 12 ఓట్లు వచ్చాయి. 32 దేశాలు ఓటు చేయలేదు. బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా మరెన్నో పశ్చిమ దేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి. కానికెనడా సోవియట్ బ్లాకుతోపాటు తీర్మానానికి అనుకూలముగా ఓటు చేసింది, అఫ్ఘనిస్తాన్, సిలోన్, భారత పాకిస్థాన్, నేపాలు దేశాలు అనుకూలముగా ఓటుచేసిన దేశాలలో ఉన్నవి.

స్వయరక్షణకై దేశాలు సమైక్యమవు హక్కుకు. అవసరమైతే అణ్వస్త్రములను రహిగియుండు హక్కుకు తీర్మానం భంగకరంగా ఉందని ఓటుకు ముందు అమెరికా ప్రతినిధి హెచ్చరించారు. తమకు కలిగిన అనుమానాలు తీరనంతవరకు రక్షణ యేర్పాట్లను రద్దుచేయుట జరుగదని ఆయన ప్రకటించారు.

బ్రిటన్ ప్రతినిధికూడ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడాడు.

అణ్వస్త్రములు లేని దేశాలు వాటిని ఉత్పత్తి చేయకుండుటకు లేకయితర దేశాలనుండి పొందకుండుటకు తమ భూభాగాలపై వాటిని నిలువ చేయుటకు అంగీకరించకుండుటకు ఎట్టి నిబంధనలను కోరుతాయో విచారించుటకు యుధాంటు (శాస్త్రీయ కార్యదర్శి) ను తీర్మానం కోరింది. యుధాంటు విచారించి వచ్చే ఏప్రిల్ వరకు నివేదిక అందజేస్తారు. ఇంకా యేయయినా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంటేకమిషన్ తీసుకుంటుంది.

అలహాబాదు బహిరంగసభలో

జూబ్లీహాల్లో 6 వ బహుమతి బాండ్ల డ్రా

రెండో ప్రణాళికకు ఆదాయకల్పనలో ఈ బాండ్లు ప్రముఖమైనవని శ్రీ పి. రంగారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 1

దేశములోని వివిధ కేంద్రాలలో బహుమతిబాండ్ల 6 వ డ్రా నేడు జరిగింది. న్యూఢిల్లీలో నేటి డ్రాకు ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభోత్సవం జరిపారు.

హైదరాబాదునగరములో రు. 100 'ఇ' వరస మరియు రు, 5 ఎ. ఇ.వరస నంబర్లడ్రాను రాష్ట్రప్రణాళిక మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి ప్రారంభించారు. నగరమేయర్ శ్రీ యీరామమూర్తినాయుడు సభకధ్యక్షత వహించారు. జూబిలీహాలులో జరిగిన యీడ్రాకు అధికారులు అనధికారులు పలువురు హాజరయ్యారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి డ్రాకు ముందు ప్రారంభోపన్యాసమిస్తూ బహుమతిబాండ్లనుకొన్న ప్రతియొకరు తమబంధువులు, స్నేహితులు కూడ కొనేలాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రణాళికలకు అంచనా వేయబడిన మొత్తంఖర్చు రు. 850 కోట్లలో పన్నులు, ఋణాలు, పన్నేతర హామీలు. బహుమతిబాండ్ల ద్వారా రు 16 కోట్లు పోగుచేయబడవలెనని దేశ ప్రజలు స్వేచ్ఛగా అధిక సంఖ్యాకులు ముందుకువచ్చి బహుమతి బాండ్లను కొనాలని మంత్రిగారు.

ఇచట జరిగిన 100 రూపాయల "ఇ" వరసలో బహుమతి పొందిన నంబర్లు దిగువ నీయబడినవి:

రు. 25000: 099472: రు 10000: 046253: రు.5000: 021523. 057741. 072354. 091410. 093523: రు. 1000: 005384. 067588. 095130. 014875. 077261. 099537. 016217. 080059. 025212. 080520. 059404. 086465: రు 500: 009955. 046285. 059467. 076411. 016131. 049183. 067315. 078197. 017483 056420. 067847. 079049. 023807. 058738. 074495 084945 032977. 058899. 075376 091633.

ఎ. ఇ. వరుస రు. 5 డ్రా మొదటి బహుమతి రు. 7500: 503905

డి వ బహుమతి రు. 2500: 452667 640122 రు 1000: 000915 17904 025628. 225238 026578 550015. 163689. 803407 174407. 816936

ఖాళ్లు లేవు

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్.

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

ప్రకటన

ఎగ్జిబిషన్ యొక్క 40 రోజుల కాలములో కాకాహోర, మాంసాహార హోటళ్ళు, తలాన్‌గల్లు, ఐస్‌క్రీమ్- కూల్‌డ్రింక్ శాలలు, పాన్ దుకాణములు, బేకరీలు, స్వీట్‌మీట్ దుకాణములు, షుగర్ స్టాండ్, చెఱకురసము, మిల్క్‌శాలలు, పండ్లరసము మున్నగువాటి ప్రదేశములు ఎగ్జిబిషన్ కార్యాలయము నందు వేలం వేయబడును. దరఖాస్తులు పంపుటకు ఆఖరుతేది 16-12-61 సా॥ 5-00 గం॥

వరుస సంఖ్య	ప్రదేశములు 1		డిపాజిట్ పైకం	వేలం తేది:
(1)	తలాన్‌గర్ నెం. 1 & 2	ప్రతిది రు:	1000/-	17-12-61 సా॥ 4.30
(2)	ఇతర తలాన్‌గల్లు	,,	150/-	,, ,, ,,
(3)	కాకాహోర హోటళ్ళు	,,	1500/-	,, ,, ,,
(4)	మాంసాహార హోటళ్ళు	,,	1500/-	18-12-61 సా॥ 5.00
(5)	స్వీట్‌మీట్ దుకాణములు	,,	500/-	,, ,, ,,
(6)	ఐస్‌క్రీం & కూల్‌డ్రింక్ పానులు	,,	200/-	19-12-61 ,, ,,
(7)	పాన్ దుకాణములు		50/-	20-12-61 ,, ,,
(8)	బేకరీలు	,,	150/-	,, ,, ,,
(9)	షుగర్ స్టాండ్	,,	200/-	21-12-61 ,, ,,
(10)	చెఱకురసం:-			
	(ఎ) మిషన్ తయారీ	,,	800/-	,, ,, ,,
	(బి) చేతితయారీ	,,	50/-	,, ,, ,,
(11)	మిల్క్‌శాల	,,	100/-	,, ,, ,,
(12)	పండ్లరసము	,,	100/-	,, ,, ,,

(1) కోరబడిన డిపాజిట్ పైకమును వేలం ప్రారంభించుటకు కనీసము రెండు గంటల ముందుగా ఎగ్జిబిషన్ కార్యాలయంలో చెల్లించవలెను

(2) గెలుపొందిన రెండరుచార్లు వేలం ప్రదేశమున పూర్తి పైకం చెల్లించవలెను. లేనియెడల ప్రదేశములు తిరిగి వేలం వేయబడును తిరుగు వేలంలో ఎగ్జిబిషన్ సొసైటీకి ఏదయిన నష్టము వచ్చేయెడల అట్టిదానికి మొదటిపాటదారే బాధ్యుడు.

నిబంధనలు, షరతులను ఎగ్జిబిషన్ కార్యాలయము నుండి పొందవచ్చును

ఫోన్: 45559.

గౌరవ కార్యదర్శి.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవం

వెంకటాపూర్‌లో

మెట్‌పల్లి, డిసెం 1

మెట్‌పల్లి సమితి బ్లాకుకు చెందిన వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవం యీనెల 28న మహా వైభవంగా జరిగింది. వేలాది స్త్రీ పురుషులు ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్భంలో బ్లాక్ అభివృద్ధి శాఖాధికారులు వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని తెలుపు ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. దీనిలో వ్యవసాయం, పశుసంవర్ధక పరిశ్రమల శాఖలకు చెందిన స్టాల్స్ యేర్పాటు చేయబడ్డాయి. ఇబ్రాహింపట్నం ఇత్తడి వస్తువులను ఉత్పత్తి చారుల సహకారసంస్థ తమ వస్తువుల ప్రదర్శనాన్ని కూడా యేర్పాటు చేసింది. మూడవ పంచవర్ష ప్రణాళికను గురించి బాగా ప్రచారంజరిగింది. ముర్రాగేదె ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించబడినది.

మెట్‌పల్లి సమితి అధ్యక్షులు శ్రీ సి. విజయరంగారావు కోరట్ల బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శ్రీ వెంకట్రామారావు, మెట్‌పల్లి నాయబ్ తహసిల్దార్ శ్రీ గంగారామ్ యాదవ్ కార్యక్రమాలను చూడవచ్చిన ప్రముఖులలో కలరు.

దివ్యజ్ఞాన సమాజ వ్యవస్థాపకుల పర్వదినము

విజయవాడ లాడ్జిలో బహిరంగ సభ

విజయవాడ, డిసెం 1

అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ వ్యవస్థాపన పర్వదినము గతనెల 17న విజయవాడ లాడ్జి భవనములో శ్రీ సి ఆర్. జోగారావు గారి అధ్యక్షత క్రింద జరిగింది.

దివ్యజ్ఞాన సమాజ సభ్యులు శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్య గారు తమ ఉపన్యాసంలో సమాజ స్థాపనోద్దేశములు, 1875నుండి యీనాటివరకు సమాజము లోక హితార్థమై చేసిన సేవ, విశ్వమానవ సౌభ్రాతృత్వమును ప్రకటించుచు నేటికి యీభావమును ప్రపంచమందలి అన్ని సమాఖ్యలవారి ఆమోదము పొందునట్లు చేయుట వివరించారు. శ్రీ చిట్టమూరి శ్రీరాములుగారు ప్రసంగిస్తూ మానవుడు తన నిత్య జీవన విధానంలో దివ్యజ్ఞాన సిద్ధాంతములను మూఢనమ్మకములను విడిగా జోడించి వ్యవహరించవలెనన్నారు. శ్రీయుతులు పోలవరపు రామచంద్రరావు, వైడిపాటి సుబ్బరామ శాస్త్రి విశ్వనాథ సోమశంకరశాస్త్రి ప్రభృతులుకూడా ప్రసంగించారు.

ముందుగా సమాజసభ్యులు వ్యవస్థాపకులయిన కర్నల్ ఆల్కాట్, మదాం బ్లావట్స్కీల చిత్ర పటాలకు పుష్పాంజలి సమర్పించారు.

అధ్యక్షుని అంత్యోపన్యాసంతో సభ ముగిసింది.

కాంగో కౌన్సిలియేషన్ కమిటీ అధ్యక్షతకు పాక్ ప్రతినిధి ఎన్నిక

న్యూయార్కు, డిసెంబర్ 1

పాకిస్తాన్ ముఖ్యప్రతినిధి సర్ మొహమ్మద్ జఫ్రుల్లాఖాన్ సమితి కాంగో కౌన్సిలియేషన్ కమిటీ అధ్యక్షులుగా నిన్న యెన్నుకో బడినారు.

బల్గేరియా ప్రతినిధి యుథాంట్ సమితి కాలాన్మీక కార్యదర్శిగా యెన్నుకోబడినందున ఆయన కౌన్సిలియేషన్ కమిటీ బాధ్యతలను నిర్వహించలేరని ఈ యెన్నిక జరుపబడింది.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయునదేమనగా కీ॥ శే॥ మంచనపల్లి తమ్ముడు విశ్వనాథంగారి స్వంతఆస్తి దబీర్‌పురా కోమటి బస్తీలో గల ఇంటి నెం. 22-2-110 మరియు 111 గల రెండంతస్తుల బంగ్లా పబ్లిక్ వేలంలో కొన్నాను. ఇది నేను కొనుటలో ఎవరికైన ఏమైన ఆక్షేపణలు ఉన్న లేక శాస్త్ర ప్రకారము హక్కు ఉన్నయెడల 15 దినములలో ఈ క్రింది అడ్రసుకు వచ్చి వాతో చెప్పగలరు. గడువు దాటినట్లు బాజాబితా రిజిష్టరీ చేయించుకొనబడును. తర్వాత ఎవరి ఏలాటి ఆక్షేపణలు చెల్లనేరవని హెచ్చరిస్తున్నాను.

ఇట్లు

బూర్గు అంజయ్యగారి భార్య

రాజమణి

హుసేనీమొహల్లా,

నూర్ ఖాన్ బజార్,

ఇంటి నెం. 22-2-425,

హైద్రాబాద్.

స్థిర సం॥ కార్తిక బ॥ దశమి
తె 5-36 ఉ ఘ వ 3-15
రా వ 12-25 మొ; 2-10 వరకు
(శాలివాహన శకము; 11-9-1883)
2-12-1961 శనివారము

"వలయు వస్తువు వగచిన వచ్చునయ్య రామి యొక్కటియే శరీరంబు నెడయు దాపమునం బొందు వగపున ధర్మమేదు నింత యెఱుఁగుదువగవనే నేమిటికిని".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

2 డిసెంబర్ 1961

శనివారము

రైల్వే ప్రమాదాలు

—(o)—

కొద్దిరోజుల క్రిందట రాజ్యసభ సమావేశములో గడచిన నాలుగు వారాలలో జరిగిన తీవ్రమైన రైలు ప్రమాదాలను గురించి సభ్యులు మిక్కిలి ఆతురతతో ప్రశ్నలు వేసియున్నారు. రైల్వే మంత్రి శ్రీ జగజీవనరామ్ ఉభయ సభలయందును చేసిన ప్రకటనలు సభ్యులను సంపూర్ణముగ సంతృప్తిపరచినవని చెప్పలేము. గడచిన నెల రోజులలో కోస్గి, మేన్‌పురి మొదలగు ప్రాంతాలలో జరిగిన రైలు ప్రమాదాలు సామాన్యమైనవి కావు. ఈ ప్రమాదాలలో డెబ్బదియారు మంది ప్రాణాలను కోల్పోయినారు; 263 గురు తీవ్రముగా గాయపడినారు. మూడింటిలోను రెండు ప్రమాదాలయందు డ్రైవర్లుకూడ ప్రాణాలను కోల్పోయినారు. రైల్వే అధికారుల ప్రకటనల ప్రకారము యీ ప్రమాదాలు పట్టాలు తొలగుట వలన కలిగినవని తెలియుచున్నది. ఈ ప్రమాదాలకు దారితీసిన పరిస్థితులను గురించి యింకను వివరముగా పరిశీలించుటకు రైల్వే శాఖచే అధికారులతోకూడిన కమిటీ ఒకటి నియమింపబడినది. కాని అధికారులతోకూడిన యిట్టి విచారణ సంఘము కంటెను నిష్పక్షపాతమైన న్యాయ విచారణ జరుపు ప్రముఖుల సంఘము నొకదానిని నియమించవలెనను అభిప్రాయమును రాజ్యసభలో కాంగ్రెసు, కాంగ్రెసేతరసభ్యులు పెక్కురు వెల్లడించినారు.

మొదట కేంద్రరైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ న్యాయ విచారణ ప్రతిపాదనకు సుముఖముగా కనుపించక పోయినప్పటికిని చాలామంది సభ్యుల అభిప్రాయములను గమనించి యీ ప్రతిపాదనను గురించి శ్రద్ధగా ఆలోచించగలమని తెలిపియున్నారు. ఇది హర్షించదగిన విషయమని చెప్పవలెను. తరుచుగా జరుగుచున్న రైల్వేప్రమాదాలు ప్రజలలో భయాందోళనలు గలిగించుచున్నవి. ప్రాణనష్టము, ధననష్టము మితిమీరి పోవుచుండుట వలన ప్రజలలో రైల్వే శాఖపై అవిశ్వాసము, అసంతృప్తి పెరిగి పోవుచున్న సూచనలు కనిపించుచున్నవి. ఇది యెంతమాత్రమును అభిలషణీయమైనదికాదు. సత్వరముగా రైల్వేశాఖలో పెచ్చు పెరుగుచున్న అసమర్థతకుగల కారణములు యేమిటో జాగ్రత్తగా పరిశీలించి నివారచర్యలను గైకొన వలసియున్నది. పట్టాలు తొలగిపోవుట, ఒకదానితో మరొకటి ఢీకొనుట, అకస్మాత్తుగ రైలునాపుట వంటి కారణాలే కాకుండ రైల్వేశాఖలో పనిచేయుచున్న వారి అసమర్థత, అశ్రద్ధ వంటివి కూడ రైలు ప్రమాదాలకు కారణమగుచున్నవని చెప్పవలెను. సమర్థులైన వారికి తగిన ప్రోత్సాహము లభించక పోయినచో నిర్లక్ష్యమునకు అవకాశములు యేర్పడగలవని చెప్పవచ్చును. అందు వలన రైలుప్రదాలకుదారితీయుచున్న పరిస్థితులన్నింటిని వివరముగా పరిశీలించి తగు సూచనలను, సలహాలను యివ్వగల విచారణ సంఘమును నియమించ వలసిన అవసరము యెంతోకలదు. కేవలము కొందరు అధికారులతో యేర్పడిన విచారణసంఘము న్యాయము కలిగించగలదని నమ్ముట కష్టము. అనుభవజ్ఞులైన పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రముఖులు, మాజీరైల్వే అధికారులతో ఒక విచారణ సంఘమును నియమించినచో సత్ఫలితాలు కలుగగలవని ఆశించవచ్చును. రైల్వేశాఖా మాత్యులు యీ విషయమును జాగ్రత్తగా పరిశీలించి యిట్టి విచారణ సంఘమును నియమించవలెనని రాజ్యసభ సభ్యులు చేసిన ప్రతిపాదనను అంగీకరించగలరని విశ్వసించుచున్నాము.

గడచిన నాలుగు వారాలలో జరిగిన మూడు ప్రమాదాలలోనుమరణించినవారిసంఖ్య గతసంవత్సరము మొత్తము మీద జరిగిన ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్యకు సమానమైనదని తెలియుచున్నది. దీనిని బట్టే యీ ప్రమాదాలు యెంత తీవ్రమైనవో స్పష్టమగుచున్నది. ఇట్టి ప్రమాదాలను శాశ్వతముగ నివారించుటకు సమగ్రమైన ఒక పథకమును రైల్వే శాఖ రూపొందించవలసి యున్నది. రాబోవు సంవత్సరాలలో దేశమంతటా రైలుదారులు యింకను యెక్కువ వ్యాపించినపుడు ప్రమాదాల నివారణకు యిట్టి సమగ్రమైన పథకము యొక్క ఆవశ్యకత యెన్నియో రెట్లు పెరుగగలదు. ఇప్పటినుండియే జాగ్రత్తపడి తగు చర్యలకై కొనినచో భవిష్యత్తులో ప్రమాదాల అవకాశాలు పూర్తిగా నివారింప బడగలవని ఆశించవచ్చును.

ఆకర్షణీయమైన ఆంధ్రప్రదేశ్ మంటపం

హైదరాబాద్, డిసెం 1

ఢిల్లీలో జరుగుతున్న భారత పారిశ్రామిక ప్రదర్శనంలోని ఆంధ్రప్రదేశ్ మంటపాన్ని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇటీవల సందర్శించారు. బిజిటర్స్ బుక్కులో ఆయన యిలా వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్ మంటపాన్ని చూచి ఆనందించాను. ఇది చాలా ఆకర్షణీయంగా వుంది. అసంఖ్యాకమైన ప్రజలను యీమంటపం ఆకర్షిస్తూ ఉంది. ఆంధ్రప్రదేశ్‌ను గురించిన ఉపయుక్తమైన సమాచారాన్ని ప్రజలకుఅందించే విధంగా యీ మంటపాన్ని చక్కగా తయారు చేశారు ఇందుకు వారు సంతోషంగా వుంది. 1961 నవంబరు 26వ తేదీ ఆఖరువారంలో 71846 మంది ఆంధ్రప్రదేశ్ మంటపాన్ని సందర్శించారు. ఆదివారాలలోను, సెలవు రోజులలోను దీనిని దర్శించే ప్రజల సంఖ్య మామూలు రోజులలోకన్న మూడు నాలుగు రెట్లు అధికంగా వుంటున్నది.

28వ తేదీన ఒక్కరోజు 6,493 మంది ప్రజలు సందర్శించారట్లు యీ మంటపంలో నెలకొల్పబడిన ఆటోమేటిక్ కౌంటర్ సూచించింది.

నిరుద్యోగ సమస్యకు పరిష్కారమార్గం

ఆర్థికాభివృద్ధిమాత్రమేనని శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెం 1

"దేశంలో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఉన్న చిక్కులు తొలగించాలంటే మన ఆర్థికాభివృద్ధి ఇమ్మడి ముమ్మడిగా సాగించడం ఒక్కటే మార్గమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈమధ్య ఢిల్లీ ఆకాశవాణి నుంచి చేసిన తమ ప్రసంగంలో ఉద్ఘాటించారు.

ఇతోధిక ఆర్థికాభివృద్ధి సాధించాలంటే విపరీతంగా ఉంటున్న జనాభా పెరుగుదలను నివారించడం, పొదుపు ఉద్యమం బాగా ఫలించేట్లు చూడడం అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కాక దైనందిన ఆర్థిక కార్యక్రమాలు కూడా ఇంకా శక్తిమంతంగా సమర్థతతో నిర్వహించడం చాలా అవసరమన్నారు. ఇదంతా జరిగినప్పుడే దేశములో ప్రతిఒక్కరికీ ఉపాధి కల్పించి ప్రాథమిక అవసరాలు తీర్చగలమన్నారు.

గత పది సంవత్సరాలలోను దేశములో కొత్త కొత్త ఉద్యోగాలెన్నో విరివిగా కల్పించడం జరిగిందని చెబుతూ మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో సుమారు 55 మొదలు 60 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలిగాయనీ రెండవ ప్రణాళికాకాలంలో 80 లక్షల కొత్త ఉద్యోగాలు యేర్పడే పరిస్థితి కలిగిందని తెలియజేశారు. అయితే దేశావసరాల రీత్యా యిది యింకా చాలదన్నారు.

ముఖ్యమయిన సమస్య జనాభా పెరుగుదల. గత దశాబ్దిలో సాలీనా 1,25 శాతంజనాభా పెర్గుదలవున్నట్లు 1961జనాభాలెక్కలప్రకారంతేలింది. ఈసంఖ్య2.1శాతం పెరిగినట్లు తేలింది. అనగా రెండవ పంచవర్ష ప్రణాళిక సమాప్తమయేసరికి సుమారు 90లక్షల మందికి నిరుద్యోగం ఉన్నట్లు తేలింది.

దీనిని ఎదుర్కోడానికి దేశములో ఉన్న మంది శక్తిని సమీకరించడానికి ప్రభుత్వం కొన్నిచర్యలు తీసుకున్నది ముఖ్యమైనది ఆర్థికాభివృద్ధి తీవ్రతరముగా కొనసాగించడం. వచ్చే 15సంవత్సరాలలో జాతీయఆదాయం 14500 కోట్లరూపాయల నుంచి 33000 కోట్ల రూపాయలవరకో లేక 34000 కోట్ల రూపాయల వరకో పెంచాలని 53000 కోట్లరూపాయల వరకూ పెట్టుబడి పెట్టాలని సంకల్పం. ఈపెట్టుబడి అంతటికీ తగినట్లుగా ఉద్యోగ సౌకర్యాలు యేర్పడాలి. దీనికోసం దేశంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి కావాలి. అందుచేతనే కీలక పరిశ్రమలకీ, భారీ పరిశ్రమలకీ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యం యిచ్చారు. కాగా ఆధునిక సాంకేతిక పద్ధతులు అవలంబించే సందర్భంలో కూడా కాయకష్టానికి సంబంధించిన కార్యకలాపాలు కూటుపడకుండా చూడడంకూడా అవసరం. మూడవ ప్రణాళికలో చిన్నతరహా పద్ధతులు పారిశ్రామిక రంగంలో ఉపయోగపడేట్లు చూస్తారు.

తర్వాతి కార్యక్రమాలకు కూడా చాలా ప్రాముఖ్యం ఇచ్చారంటూ శ్రీ నందా 1950 లో 2 వేల ఇంజనీరింగు కాలేజీలు ఉండగా యిప్పుడు దేశంలో 5 వేలు ఉన్నాయనీ గతఐదు సంవత్సరాలలోనూ మేస్త్రీలకుశిక్షణ యిచ్చే శక్తి 10 వేలనుంచి 42 వేల వరకూ పెరిగిందనీ తెలియజేశారు.

అయితే మూడవ ప్రణాళిక పెట్టుబడి రీత్యా కాజాగా ఆలోచించిన పథకములో యీ పెట్టుబడి మొదటి రెండు ప్రణాళికలకన్నా కూడా ఎక్కువగా ఉన్నా ఆదిలో అనుకున్న నిరుద్యోగుల సంఖ్యకన్నా యింకా అదనముగా 90 లక్షల మందికి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు తేలుతోంది. ఈ సమస్య పరిష్కరించడం కోసం ప్రణాళికా సంఘం గ్రామసీమలలో ఉపాధి కల్పనకు అదనముగా రు. 150 కోట్లు మూడవప్రణాళిక కాలములో ఖర్చుచేయాలని తలపెట్టారు. ఈ పథకము ప్రకారం సంవత్సరంలో సుమారు నూరు రోజులు పల్లెప్రజలకు ఏదో ఒక జీవనోపాధి లభిస్తుంది. మూడవ ప్రణాళిక చివరి సంవత్సరంలో యీ సంఖ్య 25 లక్షల మందికి లాభిస్తుంది.

—...

మర్రిగుంట ఎస్టేటు

హైద్రాబాదు, డిసెంబర్ 1

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకాలోని మర్రిగుంట ఇనామ్ ఎస్టేటుకు సంబంధించి ఆడ్వాన్సు నష్ట పరిహారంగా మూడు వాయిదాలలో రు. 3, 280 ల మొత్తాన్ని చిత్తూరు జిల్లా జడ్జి. ఇ ఏ టి. వద్ద ప్రభుత్వం తరపున కాను డిపాజిటుచేసినట్టు, సెటిల్మెంట్స్ డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

మిర్యాలగూడా సమితి సాధించిన ప్రగతి

నల్లగొండ, డిసెం 1

మిర్యాలగూడా పంచాయతీసమితి ప్రధానినెహ్రూ జన్మదినమైన నవంబరు14న ప్రారంభించబడినది. ఆర్థికాభ్యున్నతిని సాధించుటకై సమితి ప్రోత్సాహకరంగా కృషి చేసింది.

ఈ పంచాయతీ సమితిక్రింద 74 గ్రామాలు, 88 గ్రామ పంచాయతీలు వున్నాయి. వీటిఅన్నిటి జనాభాసంఖ్య 88,177.

ఈబ్లాకులో సాగుకులాయకీఅయిన భూములకు సమీకృత వ్యవసాయోత్పత్తికై యెక్కువ ప్రాముఖ్య మివ్వబడినది. దీనిదృష్ట్యా 12,165 మణుగుల యెరువులు, (పెర్టిలైజర్సు) 6672 మణుగుల మేలురకపు విత్తనాలు, 89 వ్యవసాయవస్తువులు యీ ప్రాంతానికి చెందిన రైతులకు సరఫరా చేయబడినవి. ఇంకా 1828 కంపోస్టు పిట్లు యేర్పాటుచేయబడ్డాయి. పశు సంవర్ధక విషయాలకు సంబంధించినంత వరకు మిర్యాలగూడాలో పశువుల కుపయోగపడే కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రమును, పాములపాడులో ఒక కేంద్రశాఖను యేర్పాటుచేయటం జరిగింది. సమితి యేర్పడిన సమయంలో కొత్తగా 10 ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. 4 నూతన పాఠశాలల భవనాలు యాదరపల్లి,బోర్రాయిపాలెం, రావులపెంట, అన్నరెడ్డిగూడాలలో ప్రజల సహకారంతో నిర్మించబడినవి. 28వయోజన పాఠశాలలు నెలకొల్పి వాటి ద్వారా 1059 మందిని అక్షరాస్యులను చేయటం జరిగింది. 22 యూత్‌క్లబ్బులు, 9మహిళా మండలులు ప్రారంభించబడ్డాయి, మిర్యాలగూడాలో "బాల్‌వాడి" కేంద్రం యేర్పాటు చేసి దానిద్వారా 5-10యేండ్ల మధ్యవయస్సుగల బాలలకు ఆరోగ్యవిధులు ప్రయోగ పూర్వకంగా బోధించబడుచున్నవి. ఆరోగ్య విషయంలో సమితి మంచి అభివృద్ధిని సాధించింది.

పాములపాడులో 8పడకలుగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాడ్గులపల్లి, కొండ్రోపోలు, తడకమళ్ళ గ్రామాలలో 8పడకలుగల ప్రాథమికఆరోగ్య కేంద్రశాఖలు నెలకొల్పబడ్డాయి. త్రాగుటకు మంచినీటి వసతి కల్పించుటకై 46 బావులు త్రవ్వబడ్డాయి. గ్రామపరిశ్రమ అభివృద్ధి కార్యక్రమాలక్రింద వేంపల్లిలో చర్మశాలల సహకారసంస్థ యాదరపల్లిలో చాపల అల్లికపు కేంద్రము నెలకొల్పబడినవి. మహిళలకొరకు వృత్తి కల్పించుటకై ప్రత్యేకంగా ఒక దుస్తుల తయారీ కేంద్రము ప్రారంభించబడినది. వెంకటాద్రిపాలెం, ఐలాపూర్, తహంద్, గ్రామాలను కలుపు రోడ్ల నిర్మాణం పూర్తి చేయబడినది.

—

విచారణ క్రింద నున్న అంశాలు

విచారణ పూర్తి యగువరకు రహస్యమైనవేనని స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, డిసెం 1

విదేశీ మారక నిబంధనల క్రింద జరుగుచున్న విచారణకు సంబంధించిన అన్నివిషయాలు విచారణ ముగియు వరకు రహస్యంగా ఉంచదగినవేనని న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ తెలిపిన ఆక్షేపణ సక్రమమైనదేనని నిన్న లోకసభలోసభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ తీర్పునిచ్చారు.

ఈతీర్పు ప్రకారం కలకత్తా ఫర్మ్ ఆర్థిక వ్యవహారాలపై ప్రశ్నలువేయుటకు అనుమతించనని ఆయనతెలిపారు. శ్రీ నాథ్‌పాయ్, మరికొందరు సభ్యులు ఆర్థికమంత్రినుండి వివరాలను సేకరించుటకు యత్నించగా ఉపమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ యింతవరకు తెలియజేసిన అంశాలకన్నా ఇంకేమీ వెల్లడించబడవని, వెల్లడించినచోతాను తప్పు చేసిన వాడనౌతానని శ్రీ మురార్జీ చెప్పారు.

అంతకుముందు శ్రీ భగత్ శ్రీ సుపాకర్‌కు సమాధానమిస్తూ ప్రభుత్వము కలకత్తాలో ఒక ఫర్మ్‌ను పరిశోధించి కొన్ని డాక్యుమెంట్లను వశపరుచుకున్నదని, ఆ డాక్యుమెంట్లు ఒరిస్సాకుచెందిన ఒక ప్రముఖ వ్యక్తి విదేశీ బ్యాంకులో డబ్బు నిలవ చేసినట్లు ఋజువుపరచలేదని ఒరిస్సాలోని ఒక ఫర్మ్ వ్యవహారాలలో కొన్నివస్తువులకు అంగీకరించిన వెలకన్నా అధికము చెల్లించినట్లు కొన్ని డాక్యుమెంట్లు నిరూపించాయని తెలిపారు

రష్యన్ ప్రతిపాదనకు అమెరికా నిరాకరణ

అణ్వాయుధ చర్చలలో

జెనీవా, డిసెం 1

అణ్వాయుధ పాటనపరీక్షల నిషేధ సంధికోసం సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలలో అంతర్జాతీయ కంట్రోలుకు ఎటువంటి నిబంధనలు లేనికారణాన, అమెరికా దీనిని "సర్వమూ, సంపూర్ణమూ అసంతృప్తికరముగా ఉంది" అంటూ నిరాకరించింది.

అమెరికన్ ప్రతినిధి ఆర్థర్ హెచ్ డీన్ గత మంగళవారమునాడు ఈ సంభాషణలు తిరిగి ప్రారంభమైన తరువాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇలాఅన్నారు."రష్యన్ ప్రతిపాదనలలో సంప్రతించదగిన అంశమేమీ నాకు కనిపించలేదు. ఒక్కమాటగాని, ఒక్కవాక్యం గాని నాకేమీ నచ్చలేదు".

ఈ రష్యన్ ప్రతిపాదనలను తమ బ్రిటిష్ ప్రతినిధి జోసెఫ్ గాడ్‌బెర్ తమతమ ప్రభుత్వాలకు పంపుతామని ఆయనచెప్పి, ఇంకా ఇలా అన్నారు: "ఇక్కడనే మూడు సంవత్సరాలుగా సంభాషణలు జరిపి, చివరికి అంతర్జాతీయ కంట్రోళ్ళతో మేము ఒకదానిని ప్రతిపాదించి నప్పుడు రష్యా దానిని తోసివేసింది. తిరిగి, ఆ కృషినంతనూ ఈ ప్రతిపాదన న్వారా రష్యా కాదంటున్నది.

"ఇంతకు పూర్వం మూడు సంవత్సరాలపాటు జరిగిన సుదీర్ఘ సంభాషణలలో అంతర్జాతీయ కంట్రోళ్ళ స్థానాలను నెలకొల్పడానికి తనిఖీదళాలను ఏర్పరచటానికి రష్యా అంగీకరించింది. ఈ మంగళవారము సోవియట్‌లు చేసిన ప్రతిపాదన, ఎటువంటి అంతర్జాతీయ సంధి సంస్థ ఏర్పడకుండా పూర్తిగా కాదనడానికే"

బుధవారం మధ్యాహ్నం ప్రతినిధులు తిరిగి సమావేశం జరుపవలసిఉంది. అయితే, మంగళవారంనాటిసభనుంచి రష్యన్ ప్రతినిధినెమ్యోన్ సారప్కిన్ బయటికి వస్తూ పత్రికా విలేఖరులతో బ్రిటన్ అమెరికాల ప్రతిపాదనలగురించి తను ఇకమీద చర్చించనే చర్చించ నన్నారు. మంగళవారమునాటి సమావేశంలో శ్రీ సారప్కిన్ ఈ సంగతి స్పష్టంగా చెప్పలేదని శ్రీ డీన్ చెప్పారు.

—

శ్రీ అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల కోర్సు

పరిగణనకు ప్రయత్నంచేయాలని విద్యార్థుల మెమోరాండం

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్, డిసెం. 1

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల విద్యార్థులు గత 26వ తేదీన కళాశాల పాలక వర్గానికి ఒక మెమోరాండమును సమర్పించారు. తమ మెమోరాండంలో పాలకవర్గం వారు నిర్ణయించిన నియమావళి ననుసరించి తాముఅన్నింటిని పూర్తిచేసినా దానిని ప్రభుత్వం గుర్తించకపోవటం చాలా విచారకరమని పేర్కొనబడినది.

"శుద్ధఆయుర్వేదం" డిగ్రీ కోర్సు తమకు బోధించు తామని ప్రాస్పెక్టస్ ప్రకటించారే కాని ఈ కాలేజి వారు ప్రవేశపెట్టిన కోర్సును ఇంత వరకు ప్రభుత్వం వారు అంగీకరించ లేదు, ఇది డిగ్రీ లేక డిప్లొమాకోర్సా ఇంత వరకు వారికి తెల్సి రావటం లేదని కూడా అన్నారు.

కాబట్టి పాలకవర్గంవారు ఈ ఆయుర్వేదకోర్సును గుర్తింపు చేయటానికి ప్రయత్నించాలని ఎందువల్లనంటే తాము ఇంతవరకు చాలా డబ్బుఫీజు వగయిరాల క్రింద ఖర్చుచేయటమే కాక తమ సమయాన్ని కూడా పోగొట్టుకున్నామని తెల్పినారు. ఈ సమస్య తేలంత వరకు క్లాస్‌లోకి రాకూడదనే నిర్ణయం కూడా చేయబడింది.

... ...

గత కొద్దిరోజుల క్రితం హైదరాబాదు సి. ఐ. డి. పోలీసుశాఖ వారు పినిశెట్టి కనకం అనే వృత్తి విప్రయోగిని చీపురుపల్లిలో అరెస్టు చేసి జైలు కస్టడీలోకి పంపినారని అధికారికంగా తెల్పబడుతూంది. ఇతను ఏలూరు నివాసిఅని "దుత్తూరా" అనే విషమును ప్రజలపై ప్రయోగించి వారు స్పృహతప్పి పడిపోగానే వారివద్దనున్న విలువగల వస్తువులను దొంగిలించు తున్నాడని తెల్పబడుతూంది. కనకం తూర్పుపశ్చిమ విశాఖపట్నం జిల్లాలో జరిగిన ఈ నేరాలకు బాధ్యుడని తెల్పబడుతూంది. ఇంకా విచారణ జరుగుతూంది.

... ...

భారతీయ రచయితల సమితి నాల్గవ వార్షిక సమావేశం పరంగల్లులో వచ్చేనెల 24 మరియు 25వ తేదీలలో జరుపుటకు నిర్ణయించ బడింది. ఆహ్వానసంఘ అధ్యక్షులుగా శ్రీ వై. కె. శాస్త్రిగారు ఎన్నుకో బడినారు. వార్షిక మహాసభ సన్నాహాలు చాలా చురుకుగా సాగుతున్నవి.

ప్రభుత్వోద్యోగులకు కొత్తపొదుపు పథకం

జాతీయ పొదుపు సలహా సమితి సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెం 1

ప్రభుత్వోద్యోగుల జీతపత్రాల పొదుపు పద్ధతి వంటిదే జాతీయ పొదుపు పత్రాల విషయంలో ప్రభుత్వకార్యాలయాలఉపయోగానికి ఒక కొత్త పథకం తయారైందని ఇది త్వరలో అమలులోకి వస్తుందని, జాతీయపొదుపు సలహా సమితి అధ్యక్షురాలు శ్రీమతి తారకేశ్వరి సిన్హా తెలియజేశారు.

ఈ సమితి రెండు రోజుల సమావేశం గత మాసాంతమున అనేకసిఫార్సులుచేసింది. 1961 జనవరి 1 నుంచి పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిటుదార్లవడ్డీ విషయంలో కొత్తపద్ధతి అమలులోకి వస్తుందని కూడా శ్రీమతి సిన్హా తెలియజేశారు. ఏ నెలలోనైనా ఆనెల 6వ తేదీనుంచి నెలాఖరువరకూ డిపాజిటు దారుకి బ్యాంకులోవున్న కనీసపు మొత్తంమీద యీ వడ్డీ కట్టడం జరుగుతుంది. ప్రస్తుతము పద్ధతి ప్రకారం యీ జాలం ఏనెలలోనైనా 5వ తేదీనుంచి నెలాఖరు వరకూ పరిగణిస్తున్నారు.

సమితివారి యితర సిఫార్సుల్లో కొన్ని ముఖ్యమైనవిఇవి:- జీతపత్రాల పొదుపు పద్ధతి సాధ్యమైనంతగా విస్తరింప చేసేందుకు పబ్లిక్‌రంగానికి సంబంధించిన మంత్రిత్వ శాఖలు పూనుకోవాలి. రక్షణదళ సంస్థల్లో యీ పథకం అమలులో వున్నచోట్ల జాతీయ పొదుపు పత్రాలసంస్థవారు కాన్వాస్ చేసుకోవడానికివీలు ఏర్పరుస్తారు.అన్ని మంత్రిత్వశాఖలు యీ పథకాన్ని ప్రోత్సహించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కోరితేబహుమతిబాండ్లద్రావ్యమ్నాయ కేంద్రాల్లోజరుపవచ్చు. బహుమతి బాండ్లు కొనడానికి సేవింగ్సుస్టాంపులు ఉపయోగించాలన్న సూచనవిరాంచడానికి తంతి, తపాలు శాఖ అంగీకరించారు. ప్రస్తుతం యీ సౌకర్యం ఇటువంటి స్టాంపులుసర్టిఫికెట్లకి, డిపాజిట్లకి మార్చడానికి మాత్రమే వీలుంది. అదైనా సేవింగ్సు బ్యాంకులో డబ్బు వేసేవారి సౌకర్యం కోసం మామూలు వేళలుకాకుండా యితర వేళలలో కూడా పోస్టాఫీసులు తెరిచి ఉంచడానికి అంగీకారం కుదిరింది. చిన్న నిలవల విషయంలో గోడపత్రాలు, మడత పత్రాలు చక్కనివి తయారు చేయించి వాటికి సమాచారరేడియో మంత్రిత్వ శాఖ బహుమానా లివ్వాలి.

చిన్న నిలవలకోసం రాష్ట్రాలలో ప్రచార నిమిత్తం కేటాయించిన సొమ్ములో కొంతభాగం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న నిలవల ప్రోత్సాహానికి పనికివచ్చే ఫిలిములు తీయించడానికి ఉపయోగించవచ్చునని యీ కేంద్ర సమితి సిఫార్సు చేసింది.

అంతకుముందు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి సభలో ప్రసంగిస్తూ చిన్న నిలవల ఉద్యమం దేశార్థికాభివృద్ధి రీత్యానేమి పౌరుల బాధ్యతల రీత్యానేమి చాలా ముఖ్యమన్నారు. కేవలము సంపద పెంపొందించినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్లు కాదనీ, ప్రతిపౌరుడు అభివృద్ధి కలాపంలో తనకిపాత్ర వున్నదని నమ్మేట్లు చేయడం చాల ముఖ్యమనీ యీ రీత్యా జాతీయ పొదుపుపత్రాల కార్యక్రమం అందరికీ చక్కని అవకాశాన్నిస్తోందని ఆయన అన్నారు. దేశములో 48 కోట్ల 80 లక్షల జనాభా వుండగా పదిలక్షల మంది మాత్రమే రాబడిపన్ను కడుతున్నారనీ, అలానే వ్యవసాయ రంగంలో మరో పదిలక్షల మంది పన్నుచెల్లించే వారున్నారనీ, కాగా మిగతా 48 కోట్ల 60 లక్షల జనాభాలోనూ యీ జాతీయపొదుపు ఉద్యమం ద్వారానే దేశపు ఆర్థికాభివృద్ధికి తోడ్పడవలసిందని ఆర్థికమంత్రి వివరించారు.

...—

అభివృద్ధిచెందిన ప్రతిదేశ జాతీయ ఆదాయంలో ఒకశాతం

అభివృద్ధిచెందని దేశాలకై వినియోగించాలని

టెండరు నోటీసు

షక్కర్ నగర్‌లోని మా ఫ్యాక్టరీ నుండి హైద్రాబాద్/సికింద్రాబాద్, వరంగల్, కరీంనగర్, మంచిర్యాల, జహీరాబాద్, గుల్బర్గా, యాదగిరి, మహబూబ్‌నగర్, రాయచూర్‌లకు 16-12-1961 నుండి ఒక సంవత్సరమునకు చక్కెర రవాణా చేయుటకు విడిగా అన్నిరూట్లకు లేక వొక్క దానికయిన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. చేర్చవలసిన ప్రదేశములలో బస్తాల దింపుట మరియు కుట్టు చార్జీలతో సహా పైన పేర్కొనబడిన ప్రదేశములకు షక్కర్‌నగర్ నుండి రవాణా చేయుటకు 100 కిలోగ్రాముల చక్కెర బరువుగల బస్తా చొప్పునగల పద్ధతి పైన కొటేషను పంపించవలెను. జిల్లాలలోని ప్రతి మార్గమునకు రు. 1500/- మరియు హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములకు రు.5,000/- చొప్పున కోరబడిన డిపాజిట్ పైకం నగదులో కాని లేక "గుడ్ ఫర్ పేమెంట్" అని వాసి మామూలు బ్యాంకులకు సర్టిఫై చేయబడిన చెక్కులుగాని టెండరు వెంట జత పరుచవలెను. టెండరుదార్లు తమకు గల స్వంత లారీల సంఖ్యను మరియు వాటి రిజిస్ట్రేషన్ నెంబర్లను మరియు వాటి పరిమాణములను పేర్కొనవలెను. టెండర్లు అందిన తరువాత దానిలోని రేట్లు అనుకూలముగా లేని యెడల టెండరు చార్జీలతో సంప్రదింపులు జరుపుటకు మేనేజిమెంట్ హక్కు గలిగియున్నది. టెండర్లు 8-12-61 శుక్రవారం సా॥ 8-0 గం॥ వరకు అందజేయవలెను. కంట్రాక్టుల నిబంధనల పూర్తివివరములను యీ కార్యాలయము నుండి ఆఫీసు పని వేళలలో పొందవచ్చును. ఏ కారణము చూపక టెండర్లను పూర్తిగా కాని లేక కొంత భాగముగాని, అంగీకరించుట, నిరాకరించుటకు మేనేజిమెంటుకు హక్కు గలదు.

ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్-అం.ప్ర. } సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీస్

"1961-62 సంవత్సరమునకు కార్పొరేషన్ ఉద్యోగులకు డ్రెస్సుల సప్లయికి టెండర్లు" అని పేర్కొని అట్టి వాటిని డిప్యూటీ కమీషనర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, దారుషఫా అడ్రసుకు 11-12-61 సాయంత్రము 3-00 గం. అందునట్లు పంపవలెను. టెండర్లు 12-12-1961 సా॥ 4-00 గం. హాజరయిన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షములో డిప్యూటీ కమీషనర్ చే తెరువబడును. సప్లయికి సంబంధించిన నిబంధనలు, షరతులు మరియు ఇతర వివరములను కాపీకి రు. 5/- చెల్లించి, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రొక్యూరీ సెక్షన్ నుండి పొందవచ్చును. ఏ పరిస్థితులలోను స్పెసిఫికేషన్ మరియు టెండర్ ఫారం ఖరీదు వాపసు చెల్లించబడదు.

ఎమ్. లోకనాథం
కమీషనర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

ఇండియా- స్వీడెన్‌ల మధ్య ఒప్పందం

బొంబాయి, డిసెం 1

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి అభివృద్ధి చేయడానికి మిత్రదేశాలతో ఒప్పందాలుచేసుకోవాలన్న తమ విధానానికి అనుగుణముగా భారతప్రభుత్వం తమ అణుశక్తి శాఖ ద్వారా స్వీడెన్‌లోని ఆక్టీబోలాగెట్ ఆటోమెన్రెగ్ అన్న సంస్థతో ఇటీవల ఒప్పందంచేసుకున్నదని భారత అణుశక్తి సంస్థ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో ఇంకా యిల్లావుంది. ఈ విషయకముగా ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హోమీ భానిలన్, భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు బార్టం భాభా పరస్పర అంగీకార పత్రాలు అందజేసుకున్నారు. ఈ క్రింది విషయాలలో పరస్పర సహకారంవుండాలని ఒప్పందంలో వున్నది.

రహస్యంగా ఉండనవసరము లేని సమాచారం, పత్రాలు విస్తృతముగా పరస్పరం అందజేసుకోడం, కొన్ని రంగాలలో అర్హతగలిగిన సిబ్బంది వినిమయం, అణుశక్తికి సంబంధించిన పరికరాలు ఖరీదు చేయడానికి సౌకర్యాల విస్తరణ స్వీడెన్‌లో అణుశక్తి రంగములో పరిశోధనలు అభివృద్ధి కృషి సాగించే కేంద్ర మండలి ఆటమెనర్జీ అనే ప్రభుత్వ సహాయము పొందే వ్యాపార సంస్థ ఇందులో స్వీడెన్ ప్రభుత్వానికి మెజారిటీ వాటాలున్నాయి. ఈఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రాథమిక సంభాషణలు గత జనవరిలో భారత దేశములో జరిగాయి.

భారత- స్వీడెన్ దేశాలు కుదుర్చుకున్న యీ ఒప్పందం పరస్పర లాభదాయకంగా వుంటుంది. ఉభయ దేశాలమధ్య పరిశోధనా కృషి అభివృద్ధి కృషి పెంపొందడానికి అది దోహదం చేస్తుంది.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు:

జాతీయ ఆదాయంపై సలహాసంఘం

న్యూఢిల్లీ, డిసెం 1

జాతీయఆదాయంవిషయమై సలహాఇచ్చేందుకుగాను సెప్టెంబరు నెలలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘం ప్రథమ సమావేశం 1961, డిసెంబరు19వ తేదీన జరుగుతుంది.

ఈ విషయం భారత ప్రధానమంత్రి ప్రశ్నల సమయములో లోక్‌సభలో లిఖితంగా తెలియచేశారు.

ఈ సంఘంలో ఈ క్రింది సభ్యులు ఉన్నారు: కేంద్ర గణాంకసంస్థ డయిరెక్టర్ - ఎక్స్ ఆఫీషియోఅధ్యక్షులు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకుచెందిన డాక్టర్ ఐ. జి. పటేలు, ఢిల్లీ ఆర్థిక పాఠశాలకు చెందిన డాక్టర్ కె. ఎన్. రాజ్, కలకత్తాలోని భారత గణాంక సంస్థకు చెందిన ప్రొఫెసర్ ఎమ్. ముఖర్జీ, పూనాలోని గోఖేల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్, ఎకనమిక్సుకు చెందిన ప్రొఫెసర్ వి. ఎమ్. దండేకర్, బొంబాయిలోని ఇండియా రిజర్వు బ్యాంకుకు చెందిన డాక్టర్ ఎస్. ఎస్. ఆర్. శాస్త్రి, ఢిల్లీలోని ఆర్థికాభివృద్ధి సంస్థకు చెందిన శ్రీ పి. ఎస్. ధార్, న్యూఢిల్లీలోని ఎప్లైడ్ ఎకనమిక్ రిసెర్చి జాతీయ సమితికి చెందిన శ్రీ ఎమ్. వి. రైపతియసభ్యులుగా ఉన్నారు. న్యూఢిల్లీలోని కేంద్ర గణాంక సంస్థలో జాతీయ విభాగము ప్రత్యేక విధుల ఆఫీసరు ఈ సంఘానికి సమావేశ కర్త.

కలకత్తాపై అణుధూళి

ట్రాంబేలోని అణుశక్తి సంఘము జరిపిన జరిశీలనలనుబట్టి కలకత్తాలో వాతావరణంలోరేడియోధార్మికశక్తి వర్షపునీటి అణుధూళి యెక్కువైనట్లు తేలింది, అయితే ఈ పెరుగుదల దేశంలోని యితర నగరాలలోకంటె అంత ఎక్కువ కాదు. భారత దేశములో వాతావరణంలోని రేడియోధార్మికశక్తి 1961 సెప్టెంబర్ మధ్యనుంచి పెరుగుతూ తరుగుతూ వున్నది. సుమారు ఒక ఘనపు మీటరు గాలిలో 20 మైక్రో - మైక్రో క్యూరిన్ రేడియో ధార్మికశక్తి వున్నది. రక్షణ చర్యలు అవసరమయితే ప్రభుత్వం ప్రజలకు తెలియచేస్తుంది. ప్రస్తుత పెరుగుదల ప్రజలఆరోగ్యానికిప్రమాదకారిగా లేదు. ప్రత్యేక చర్యలు ఏమీ అవసరములేదు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు యిచ్చిన సమాధానములో పై సమాచారాన్ని తెలియచేశారు.

రాజకీయపక్షాల పరిగణన

క్రిందటి జనరలు ఎన్నికలలో పోటీ చేసిన రాజకీయపక్షాల పరిగణనసిద్ధాంతం - అంటే పోలైన సక్రమ ఓట్ల మొత్తంలో నూటికి మూడు వంతులు ఓట్లు రావడము - లో మార్పు లేదనీ అయితే ఆ సూత్రం ఆ రాజకీయ పక్షాలకు ఒక్కొక్క రాష్ట్రములో వచ్చిన ఓట్ల బలానికి వర్తింప చేస్తున్నారనీ, 1957 జనరలుఎన్నికలలో పోటీచేయని కొన్ని రాజకీయ పక్షాలను పరిగణించి ఎన్నికల చిహ్నాలు కేటాయించడము జరిగినదనీ కేంద్ర న్యాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యం. హజర్నవిస్ రాజ్యసభలో శ్రీ పి. రామమూర్తి ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియచేశారు.

విరాళ పద్ధతిని ఆరోగ్యసేవా పథకం

దాదాపు ప్రభుత్వ హోదాగల కార్యాలయాలు స్వయం నిర్ణయాధికారాలు గల సంస్థలు కలిపి మొత్తము 47 సంస్థలు విరాళ పద్ధతిని ఆరోగ్య సేవా పథకం క్రింకు వచ్చాయి ఈ కార్యాలయాలు ఒక్కొక్క ఉద్యోగికి పడాదికి రు. 80 లు చొప్పున లేదా అదే హోదాగల కేంద్రప్రభుత్వఉద్యోగులకు నిర్ణయించబడిన రేట్లచొప్పున- యీ రెండింటిలో ఏది ఎక్కువయితే ఆ రేటు ప్రకారం కేంద్ర రెవిన్యూలకు విరాళం చెల్లించవలసి ఉంటుంది. ఈ విరాళ పద్ధతిని ఆరోగ్య సేవా పథకాన్ని ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ నిర్వహించారు.

ఈవివరాలు రాజ్యసభలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియజేశారు.

జవుళిమిల్లు కార్మికులు

జవుళి మిల్లు కార్మికుల వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు వర్తింపచేయడానికి ఆర్థికశాఖ ఆమోదించింది. ఈ సిఫార్సులను అమలు పరచడానికి ఈ సిఫార్సులకు గల కారణాల విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఉప మంత్రి శ్రీ అబిద్ అలీ లోక్‌సభలో శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ, శ్రీ తంగమణి, పండిత డి. ఎన్. తివారీల ప్రశ్నకు జవాబుగా పై సమాచారం తెలిపారు.

ఆకాశవాణి క్రీడా వ్యాఖ్యాతలు

శ్రోతలవద్దనుంచి క్రీడావ్యాఖ్యాతలనుగురించినప్రశంసలూ, విమర్శలూ కూడా అందాయనీ, అందువల్లవాటిని బట్టి శ్రోతలకు ఒక వ్యాఖ్యాత నచ్చాడని గానీ నచ్చలేదనిగానీ చెప్పడము సాధ్యం కాదనీ కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి, డాక్టర్ బి. వి. కేస్కర్ లోకసభలో శ్రీ విభూతి మిశ్రా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానము చెప్పారు.

ప్రశంసాత్మకమూ, విమర్శాత్మకమయిన అన్ని అభిప్రాయాలనూ ఆకాశవాణి జాగ్రత్తగా పరిశీలించిందనీ, వాటి లోపాలనూ, విశేషాలనూ గమనించి, వ్యాఖ్యానప్రమాణాలను పెంపొందించే వుద్దేశముతో, వాటిని గురించి ఆయా వ్యాఖ్యాతలతో చర్చించడమయిందనీ కూడా డాక్టర్ కేస్కర్ వివరించారు.

దామోదర లోయ కార్పొరేషను

ఇదివరకే పని ప్రారంభించిన దామోదరలోయకార్పొరేషను విద్యుత్పథకాల పెట్టుబడిపై 1962-63 లో లాభం 6.8 శాతంవుంటుందనిఅంచనా.

రాజ్యసభలో శ్రీ రామ్‌సహాయ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ఉపమంత్రి, శ్రీ సైనుఖ్‌లాల్ హాథీ లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ పై విషయం తెలియజేశారు.

ఈ కార్పొరేషన్ మొత్తంవ్యయం రూ. 14,17,77,898 లోను మొత్తము అందినసొమ్ము- రు. 7,93,08,892 లు. ఖర్చు నికరం - రు. 6,24,99,001 లు.

వరదనివారణ చర్యలవల్ల ప్రత్యక్షమయిన ఆదాయం వుండదు. నేద్యపునీటి సౌకర్యాలవల్ల లాభం వచ్చే అవకాశం కక్కువ. అయితే, విద్యుత్ పథకాలులాభదాయకమే, అనికూడా శ్రీ హాథీ చెప్పారు.

1961 సెప్టెంబరు - అక్టోబరులలో వియన్నాలో జరిగిన అంతర్జాతీయ అణుశక్తి సంఘం 6 వ సమావేశంలో అణుశక్తి సంస్థ నిధికి లోగడ వలెనే 1960 లో కూడా భారత ప్రభుత్వం స్వచ్ఛంద విరాళం యివ్వదల్చినదని భారత ప్రతినిధివర్గం తెలియజేసింది. ఆ తర్వాత జరిగిన సమావేశములో సభ్యత్వ దేశాలు స్వచ్ఛంద విరాళాలను గూర్చి వాగ్దానాలు చేసినప్పుడు, భారత దేశం విరాళం విషయము భారత ప్రభుత్వ పునః పరిశీలనలో వున్నదని, ఆ సమావేశంలో జరిగిన కొన్ని సంఘటనలు తటస్థంగా వున్న ఆసియా, ఆఫ్రికా దేశాలకు సంతృప్తికరంగా వుండడమే అందుకు కారణమనీ తెలియచేశారు. ఎప్పుడు కూడా విరాళం ఆపడం జరగనందున ఉపసంహరణ ప్రసక్తే లేదు.

ప్రధానమంత్రి పార్లమెంటరీకార్యదర్శి శ్రీ సదత్ అలీఖాన్ లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పై సమాచారం తెలియజేశారు.

సమితి-కటాంగా ఒడంబడిక

అక్రమమైనదని యుథాంట్‌కు సోవియట్ ఫిర్యాదు

మాస్కో, డిసెం 1

సమితి, కటాంగా అధికారులు అక్టోబర్ 14 న కుదుర్చుకున్న యుద్ధ విరమణ ఒడంబడిక అక్రమమైనదని సోవియట్ ప్రతినిధి సమితి ప్రధాన కార్యదర్శి యుథాంట్‌కు నిన్న ఫిర్యాదుచేశాడని టాస్ ప్రకటించింది

ఒడంబడిక భద్రతా మండలి అనుమతిలేకుండా, కేంద్ర కాంగో ప్రభుత్వముతో సంప్రదించకుండా కుదుర్చుకోబడినందున న్యాయబద్ధమైనది కాదని ఆయన ఆక్షేపణ తెలిపారట.

సమ్మెల నిషేధం

ప్రభుత్వం వివరణ

హైద్రాబాదు, డిసెం 1

1947వ సంవత్సరం పారిశ్రామిక వివాదాల చట్టం 10(3) వ సెక్షన్‌ను అనుసరించి ప్రభుత్వం జారీ చేసే సమ్మెల నిషేధపుటుత్తర్వు వర్తింపును గురించి ఒక జిల్లానుండి వివరణ అడిగారు. పై చట్టాన్ననుసరించి సమ్మెల నిషేధపుటుత్తర్వును జారీచేసిన తేదీనుండి అమలు పరచవలెనా లేక తస్సంబంధమయిన పార్టీలకు నిషేధపుటుత్తర్వునుఅందజేసిన తేదీనుండా లేక ఆ ఉత్తర్వును అధికారిక గజెటులో ప్రకటించిన తేదీనుండి అమలు చేయవలెనా అనేదే ఆ సందేహం- న్యాయశాస్త్రరీత్యా ఇందుకు సంబంధించిన పరిస్థితి దిగువవిధంగా ఉందని ప్రభుత్వం వివరించింది.

చట్టాన్ననుసరించి గజెటులో ప్రకటించడం అవసరమయితే ఆ విధముగా గజెటులో ప్రకటిస్తే చాలు. కాని ప్రకటనా పద్ధతిని మాత్రము ఇది సూచించదు. అయితే పై చట్టం 10 (3)వ సెక్షనుమాత్రం ఉత్తర్వులను గజెటులో ప్రకటించాలని సూచించలేదు. అందువల్ల నిషేధపుటుత్తర్వును తస్సంబంధమయిన పార్టీలకు అందజేసిన తేదీనుండే అది అమలులోకి వచ్చినట్టుగా భావించబడుతుంది. అంతమాత్రాన అది పార్టీలోని ప్రతి వ్యక్తికి వ్యక్తిగతంగా తెల్పబడాల్సిన అవసరంఉందనిగాని, అదిఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రకటించబడాలని గాని దీనిఅర్థంగాదు, ఆయా సంఘాలకార్యదర్శులకు ఆ ఉత్తర్వును అందజేస్తే దానిని పనివారలకు తెలియజేసినట్టుగానే భావించబడుతుంది. పార్టీలకు సమ్మెల నిషేధపుటుత్తర్వులను అందజేసిన తర్వాత గూడా పనివారలు సమ్మెలో పాల్గొన్నట్లయితే దానిని చట్టవ్యతిరేక మయినదిగా భావించి సదరుచట్టం 28వ సెక్షన్నుమనుసరించి వారికి శిక్షలు విధిస్తారు.

అటువంటి ఉత్తర్వులను ఎట్లయినా గజెటులో ప్రకటిస్తారు. అయితే గజెటులో ప్రకటించిన తేదీనుండే ఆ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని భావించరాదు. నిజానికి ప్రకటనా పద్ధతిని గురించి ఆ నియమావళి ఏమీ సూచించలేదు. ఉత్తర్వు వర్తించేడి వారి ప్రతినిధులకు యీ ఉత్తర్వును అందజేస్తే చాలు.

అర్జెంటీనాలో భారత సాంస్కృతిక కార్యక్రమాలు

న్యూఢిల్లీ, డిసెం 1

అర్జంటీనా విదేశ వ్యవహారాల కార్యాలయం, సాంస్కృతిక శాఖ అర్జంటీనా అధ్యక్షులు అర్తురో ప్రాన్ డిజి భారతదేశం సందర్శించనున్న సందర్భాన్ని పురస్కరించుకొని లాస్ మార్టిన్‌పుర మందిరంలో నాలుగు సాయంత్రాలు వరుస సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఈ విషయంలో భారతరాయబారకార్యాలయం సహకరించింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు అనేకమంది ప్రజలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని సాంస్కృతికవ్యవహారాల శాఖ డైరెక్టరు జనరల్ నవంబరు 21వతేదీన ప్రారంభించారు అర్జంటైనా నర్తకి కుమారి మీర్తాబార్బీ ఒక భరతనాట్యం ప్రదర్శన ఇచ్చింది.

రెండవసారి సాయంత్రం భారతీయ నాట్యసంగీతాలపై తీసిన వలస చిత్రాలు స్పానిష్ భాషలో వ్యాఖ్యానం చెబుతూ ప్రదర్శించారు. నవంబరు 23వ తేదీన డాక్టరు ఫెరాండి డెమరి "నేటి ప్రపంచ పరిస్థితిలో భగవద్గీత ప్రాధాన్యం" అనే విషయంపై ప్రసంగించారు. చివరిరోజున బహుమతి ప్రధానోత్సవంఅతి వైభవంగాజరిగింది. న్యూఢిల్లీలోని శంకర్స్ వారపత్రిక పోటీలో గెలుపొందిన ఆరుగురు అర్జెంటైనా బాలలకు భారత రాయబారి శ్రీ తారాసింగ్‌గోర్ బహుమతులు పంచిపెట్టారు. అటుతర్వాత భారత రాయబారి కార్యాలయ ప్రథమ కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణన్ "భారత ఆర్థికాభివృద్ధి" అనే విషయంపై ప్రసంగించారు. ప్రసంగానంతరం డాక్యుమెంటరీ చిత్రాలు ప్రదర్శించారు.

...—...

శ్రీ జఫీరొద్దీన్‌కు షోయబుల్లా పతకం

హైద్రాబాదు, డిసెంబరు 1

షోయబుల్లాఖాన్ సువర్ణపతకం డిసెంబర్ 2 న ఉస్మానియా స్నాతకోత్సవంలో శ్రీసయ్యద్ జఫీరొద్దీన్‌కు బహూకరించబడుతుంది. షోయబుల్లాఖాన్ స్మారకనిధి నుండి యీ పతకం విలువ రు. 42-85 1959లో శ్రీ కె. రామకృష్ణప్రసాద్‌కు, 60లో అతియా ఎఫెండీకి యీ పతకం లభించింది.

సైఫాబాద్‌లో అకౌంటెంట్ జనరల్స్ ఆఫీసుకు ఆనుకొనియున్న రహత్‌మంజిల్, కీర్తిశేషులైన అఫ్‌సార్ జంగ్ బంగ్లా యొక్క నిర్మాణపు వస్తువులను

రేపే ఆదివారం

రహత్ మంజిల్ ఆవరణలో ఉ॥ 11-00 గం.

వేలంలో అమ్మబడును

రంగూన్ టేక్‌వుడ్ పెద్దసైజు దూలములు, ఆర్. డి. డబ్ల్యు. ప్లాంక్స్ వందలాది వాసములు, రెండు అందమైన ఆర్. టి. డబ్ల్యు. ట్రేర్ కేసులు, ఒక అందమైన అనేక రంగుల గ్లాస్ ప్యానల్, వెల్డింగ్ వర్కు తలుపు ఒక వందల ఆర్. టి. డబ్ల్యు. అందమైన కొయ్య మరియు గ్లాస్ ప్యానల్స్ కిటికీలు, డజనులకొలది ఇనుపకమ్ములు, గర్డర్లు, పెద్ద మొత్తములో జింక్ షీట్లు, చేలాది ఇంగ్లీషు కవేలీలు, పాబాద్ రాళ్ళు, పాలిష్ చేయబడిన రాళ్ళు, కాస్ట్ ఐరన్ రైలింగ్స్, ఎలక్ట్రిక్ పోల్స్, పెద్ద మొత్తములో ఎలక్ట్రిక్ వైర్, వందల అడుగుల నీటి గొట్టములు మరియు అనేక రకముల వస్తువులు గలవు.

వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్ దివాన్‌దేవిడి, ఫోన్: 5111

మనోహర్ - సికింద్రాబాద్
ఎ. జి. ఫిల్మ్స్:

ఓ పెరాహాస్



తా: సరోజాదేవి, అజిత్, కె ఎన్. సింగ్, మారుతి, లలితాపావర్.
నిర్మాత:- ఎ. ఎ. నదీద్ వాల.
దర్శకత్వం:- పి. ఎల్. సంతోషి.
సంగీతం: చిత్రగుప్త

6 వ సంయుక్త వారం

ప్రకాశ్ హైద్రాబాద్ — లిబర్టీ హైద్రాబాద్
నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30.
సుధా పిక్చర్స్ విడుదల.



హోమివాడియాస్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో (హిందీ)
నేటి రాత్రి
కృష్ణా
గుల్జార్‌హౌజ్, హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30
మరియు
మోహన్ రామా
నిజామాబాద్ వరంగల్
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

2 వ వారము
కె. ఎస్. మిల్స్:

ఝుమ్రూ

తా: మధుబాల, కిషోర్‌కుమార్, చంచల్.
దర్శకత్వం: శంకర్ ముఖర్జీ
ప్రభాత్ - హైద్రాబాద్
నేడు 8 ఆటలు: 8-15, 6-30, 9-30.
—విజయ విడుదల.

2వ వారము!

నేడు, రేపు

ఉ॥ 11-0 గం॥ కు

ప్రత్యేక ఆటలు:

పెండ్లిసందడి

(తెలుగు)

తా: ఎ. నాగేశ్వరరావు.
అంజలీదేవి, బి. సరోజ, చలం.

ప్రభాత్ - హైద్రాబాద్.

4 వ సంయుక్త వారము

తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హర్‌నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.

సంగీతం:- వేణు

హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం: పి.యస్ రావు

సాగర్- హైద్రాబాద్ — చిత్రా- సికింద్రాబాద్
ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్. — శ్రీ ప్రభాత్ - నిజామాబాద్
—రామకృష్ణా పిక్చర్సు రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ విడుదల.

అనంద సమయాలను ఇంకా ఆనందప్రదం చేయండి

శుభాకాంక్షలను లేక అభినందనలను 'గ్రీటింగ్స్ టెలిగ్రాము' ద్వారా పంపండి.

ఇలాంటి టెలిగ్రాములు ప్రత్యేకమైన సచిత్ర కాగితాలమీద, ఆకర్షణీయమైన కవర్లలో అందజేయబడుతాయి.

స్వకీయ, సాంఘిక వ్యవహారాలకు సరిపోయే నిర్ణీతమైన శుభాకాంక్ష సందేశాలు అనేకం వున్నాయి; సందర్భోచితమైన సందేశాన్నిపంపవచ్చు.

సాధారణ గ్రీటింగ్స్ టెలిగ్రాముకు కనీస రుసుము 50 న. పై. అటుపైన ప్రతి మాటకు 7 న. పై. చొప్పున చెల్లించాలి.

డీలక్స్ సర్వీసు

నిర్ణీత వాక్యాలలో కాక, మీ సందేశానికి యింకా సామ్మిహిత్యభావం చేకూర్చాలంటే, అందుకు డీలక్స్ టెలిగ్రాము సౌకర్యం వుంది.

మీ యిష్టంవచ్చిన సందేశం వ్రాసి, 'డీలక్స్' అని సూచిస్తే చాలు. మీ టెలిగ్రాము ప్రత్యేకమైన గ్రీటింగ్స్ కాగితంమీద అందజేయబడుతుంది.

మీ సందేశాన్ని గ్రీటింగ్స్ లేక డీ లక్స్ టెలిగ్రాముల ద్వారా పంపండి

తంతి, తపాలా శాఖ

నేడే చూడండి!
సికింద్రాబాద్.. అలంకార్ లో
హైదరాబాద్.. అశోక్ లో

రాజశ్రీ వారి
శేఖ్ షా రాజా

తారాగణం.. నాగేశ్వరరావు.. కాంతారావు.. రేలంగి.. రాజసులోచన దేవిక.. గిరిజ

దర్శకుడు... రామకృష్ణ
సంగీతం... ఘంటసాల

వేలం

చిక్కడపల్లి కొత్తపేటలలో నీమ్‌కర్ బిల్డింగ్ ఎదుట కొత్త డిజైనులో ఇటీవలె నిర్మించిన రెండు విశాలమైన బంగళాల వేలం నం. 1-1-287 8-12-61 17 and 18 ఆదివారం ఉదయం 10-00 గంటలకు రిజిస్ట్రేషన్ సమయంలో ఖాళీచేసి పూర్తి స్వాధీనము చేయబడును. ఆస్తి ప్రస్తుతం తాకట్టులో నున్నది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ & గవర్నమెంట్ ఆక్షనీర్స్
ఈసామియాబజార్,
హైదరాబాద్.
[B. A. P.]

సెంట్రల్ రైల్వే
ప్రకటన

భారతాధ్యక్షుని తరపున, నికింద్రాబాద్ గుడ్‌స్‌షెడ్‌లో నిల్వయున్నట్టి, డెలివరీ చేయని వస్తువులు మరియు చెడిపోయి నిలిపివేయబడిన ఆహార ధాన్యములు ఇండియన్ రైల్వేల చట్టము యొక్క 55,56 సెక్షన్‌ల ప్రకారము 17-12-1961 ఆదివారం ఉదయం 10-00 గం. బహిరంగ వేలములో అమ్మబడును. వేలము నకుగల వస్తువులు సరైన రకము, పరిమాణముగలవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలములో వస్తువుల నిలిపివేయుటకు హక్కుగలిగియున్నారు.

వేలమునకు రెండు రోజులు ముందుగా వస్తువులను నికింద్రాబాద్ గుడ్‌స్‌షెడ్ కార్యాలయములో పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. వేలములో పుంచబడిన చెడిపోయిన ఆహార ధాన్యములు పప్పు పదార్థములు, పశువులు, కోళ్ల ఆహారమునకు మాత్రమే ఉపయోగించవలెను. ఈ నిర్ణీత నిబంధనపైనే అమ్మకము జరుపబడును. కొనుగోలుదారు పై నిబంధనల ప్రకారమే ధాన్యముల ఉపయోగించగలనని వ్రాతపూర్వకముగా వ్రాసియివ్వవలెను.

నేడు, రేపే
ఉ॥ 11-0 గం॥
ప్రత్యేక ఆట:
ఐలవేల్పు
(తెలుగు)
కొత్తప్రింటు
తా॥ నాగేశ్వరరావు. అంజలి, రేలంగి.
బసంత్ - కాచిగూడ, హైదరాబాద్

వరంగల్, రంగంపేటలలో
మా తాతా- మెర్సిడెస్-బెంజ్ సర్వీస్ సెంటర్
ప్రారంభోత్సవ సందర్భమున
4-12-61 నుండి 3-1-1962 వరకు
ఉచిత సర్వీసు — మెయింటెనెన్సుకు
తాతా- మెర్సిడెస్ బెంజ్
యజమానులను ఆహ్వానించుచున్నాము
మదూరి మోటార్స్: బషీర్‌బాగ్, హైదరాబాద్
మదూరి మోటార్స్: వరంగల్.
వారి అభినందనలు.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రతివారు అభినందించుచున్న గొప్ప ఆకర్షణీయ చిత్రము
కె. అమర్ నాథ్స్:
బడా ఆద్మి
తా॥ షేక్ ముక్తార్, నవిరాజ్, విజయచౌదరి, సజ్జన్, ముక్రిజ.
సంగీతం: చిత్రగుప్త.
ఒకే వ్యాయము:
జమ్‌ఖుద్ హైదరాబాద్ — నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
కమల్ హైదరాబాద్ — నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
అజంతా సికింద్రాబాద్
—డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ బాలాజీ పిక్చర్స్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Pudlication Lt. Golkonda Printing Press Hyderabad A P

మనుషుల్లాబ్రతుకుమనిచెప్పిన మహావ్యక్తి గురజాడ

వారి అభ్యుదయవాదం, పెట్టినఒరవళ్ళుఅందరికీ అనుసరణీయాలని నగరసభలో ప్రసంగాలు

హైదరాబాద్, డిసెంబర్ 1

గురజాడ మహాకవి ఎందుకయ్యాడు? ఆంధ్రదేశము ఆతని అంతగా ఎందుకు ఆరాధిస్తున్నది? అన్నప్రశ్నలు వేసుకుంటే శ్రీ అప్పారావుగారి ప్రతిభ ద్యోతకం కాగలదని గురజాడ ద్రష్ట అనిశక్తిసంపన్నుడని నిన్న సాయంత్రం గురజాడ జయంతి సందర్భముగా జరిగినసభలో ప్రసంగిస్తూ శ్రీ గోరాశాస్త్రి పేర్కొన్నారు.

తిలక్ మెమోరియల్ హాలులో జరిగిన ఈసభకు డాక్టరు గిడుగు సీతాపతి అధ్యక్షత వహించారు.

శ్రీ సీతాపతి అప్పారావుగారు వ్యక్తిగతముగాకూడా గొప్పవాడని కన్యాశుల్కములోని పాత్రలన్నీ సజీవమైనవని అట్టివారు ఈ కాలములో గూడా లభిస్తారని గురుజాడ రచనల వల్ల వ్యావహారిక భాషావాదానికి ప్రాచుర్యము లభించిందని అన్నారు. "1901లో వ్యావహారిక భాషా ఉద్యమము ప్రారంభమైంది. శ్రీ అప్పారావుగారు 1909లోపాటలు, గేయాలు వ్రాయుట ప్రారంభించారు. వారు 1915లో పోయారు. అంటే ఆరుపంవత్సరాలపాటే వారు రచనా వ్యాసంగము చేసింది. ఆకొద్ది కాలమే వారిని తెలుగుజాతి పూజించేలా చిరస్మరణీయులనుగా చేసింది. మహాకవి అంటే లోతెడన్ని గ్రంథాలు వ్రాయ నవసరములేదనిమణిపూసలాంటి ఒకపద్యం లేక పాట వ్రాసినా చాలని అట్టివనే గురజాడ చేశారని" శ్రీసీతాపతి వివరించారు.

"దేశమును ప్రేమించుమన్నా అనే గీతము మన తెలుగువారికి జాతీయ గీతము. శ్రీ రాయప్రోలు ఏదేశమేగినా ఎందుకాలిడినా అన్న ఉద్దేకపూరిత ప్రబోధ గీతాన్ని వ్రాశారు. టాగోర్ దేశాన్ని ప్రేమించడముతో పాటు ప్రపంచాన్ని గూడా ప్రేమించుమన్నారు. గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషా ఉద్యమాన్ని లేవదీస్తే అప్పారావుగారు ఆ ఉద్యమాన్ని తమ రచనలద్వారా పరిపుష్టం చేశారు. గురజాడ రచనలు శాస్త్రీయ అభిరుచులకు మాత్రమే సరిపోయేవికావుకలశాలంపనికివచ్చేవి. మనకు 15వందలవరకు నాటకాలున్నా అందులో రెండే రెండు గణుతింపదగినవి. అవి కన్యాశుల్కములు ప్రశాపరుద్రీయం అని చెప్పారు వీరు.

తరువాత శ్రీమతి వి. సీతాకల్యాణి ప్రసంగిస్తూ నవ్యసాహిత్య సృష్టికి శ్రీ గురజాడ అప్పారావు, రాయప్రోలు, సుబ్బారావు అధికముగా తోడ్పడ్డారని మనకు జీవద్భాష నవ్యావహారిక భాషను అందించింది వారేనని అన్నారు. సంఘములోని పరిస్థితులకు దర్పణముగా గురజాడ సాహిత్యాన్ని సృష్టించడమువల్లనే మహాకవి అయ్యాడని అన్నారు.

ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి తమ ప్రసంగములో గురజాడ ఆంధ్రజాతికి ముందు చూపు ఇచ్చాడని కందుకూరి సంఘసంస్కర్త అయితే గురజాడ ఒక స్రష్టగా రాణించాడని పోల్చి చెప్పారు. గురజాడ అభ్యుదయవాది. సర్వకాలానికి సమశాలికుడు, తమిళులకు సుబ్రహ్మణ్య భారతి, హిందీవాదులకు ప్రేమచంద్ తరకలకు ఇక్బాల్ వలె మనకు గురజాడ మహాకవి ఆదర్శమూర్తి అని వీరు అన్నిరకాల సాహిత్య ప్రక్రియలు చేశారని ఉత్తమ మానవతావాది అని వివరించారు శ్రీ గోరాశాస్త్రి. అప్పారావు ఉత్తమ మానవుడు ఉత్తమ హృదయం కలవాడని కన్యాశుల్కములో శుష్కపాత్రలు లేవని మన భావనలోనే విప్లవాన్ని తీసుకోవచ్చాడని అతను రచించిన దేశభక్తి గీతం అన్ని దేశాలకు వర్తిస్తుందని మనను మనుషుల్లా బ్రతుకుమని కొన్ని ఒరవడుల పెట్టారని ఇట్టి మహానుభావులు ఎన్నాళ్ళకోగాని జన్మించరని వర్ణించారు.

తరువాత శ్రీ సి. వి. కృష్ణారావు గురజాడనుగూర్చి జరిగే చర్చ వారి ప్రతిష్ఠను ఇనుమడింప చేస్తున్నదని అంతా వారి రచనల చదవాలని సలహా ఇచ్చారు.

శ్రీ వాత్సవ మాట్లాడుతూ గురజాడ దుందుభి నామసంవత్సరములో జన్మించాడని వారి జన్మతేదీనికరంగా తేల్చబడలేదని వారి జయంత్యుత్సవాలను శతాబ్ది ఉత్సవాలను ఇంకా ఘనముగా జరుపుకోవాలని అన్నారు.

తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

మైసూరు ఉపమంత్రి నగరానికి రాక

హైదరాబాదు, డిసెంబరు 1

మైసూరు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు విద్యుచ్ఛక్తిశాఖల ఉపమంత్రి 1961 డిసెంబరు 6వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు బెంగుళూరు నుండి విమానంలో బయలుదేరి హైద్రాబాదుకు వస్తారు. అదే రోజు సాయంత్రము 6 గంటలకు కారులో బయలుదేరి వీదర్ వెళ్తారు. డిసెంబరు 8వ తేదీన ఉదయం 10 గంటలకు కారులో హైద్రాబాదుకు తిరిగి వచ్చి అదే రోజు ఉదయం 10-15 గంటలకువిమానంలో బయలుదేరి బెంగుళూరు వెళ్తారు.

గ్రామ వార్తలు

మహబూబునగర్ ఉపాధ్యాయ పరిషత్ నూతన కార్యవర్గం

మహబూబునగర్, డిసెంబర్ 1

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి అనుబంధము చేయబడ్డ మహబూబునగర్ పరిషత్ కార్యవర్గ యెన్నికలు గత నెల 26న జరిగాయి. ఈక్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు. శ్రీ నరసింగరావు యెన్నికలను నిర్వహించారు.

అధ్యక్షుఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. జానకిరాం, యం. రంగారావు, అనంతరామశర్మ ప్రధాన సంయుక్త కార్యదర్శులు అహ్మద్ బిన్ సుల్తాన్, గంగన్న, భవానిసింగ్, కోశాధికారి, మహ్మద్ జాఫర్ షరీఫ్, సలహాదారు శ్రీ వి. వి. రత్నం.

యెన్నిక సమావేశము జరుగుటకు ముందు శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి. ని రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్‌లను పరిషత్ సగౌరవంగా సన్మానించింది. ఉపాధ్యాయ పరిషత్, సమితుల తరపున అతిథులకు పూలమాలలు వేయబడ్డాయి.

మధ్యాహ్నము జరిగిన బహిరంగ సమావేశానికి పరిషత్తు నూతన అధ్యక్షులు శ్రీ బి. జానకిరాం అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బి. సుల్తాన్ అతిథులకు సభికులకు స్వాగతము చెప్పారు. సమావేశంలో శ్రీయుతులు రామచందర్ సింగ్, రాఘవాచారి ఉపన్యసించారు. 2 వందల మంది ఉపాధ్యాయులు సభకు హాజరైనారు.

గోపాలరావుపేటలో గ్రామ సహాయకులకు శిక్షణ

కరీంనగర్, డిసెం 1

గంగాధర్ గ్రామానికి 10 మైళ్ళ దూరంలోఉన్న గోపాలరావుపేటలో గతనెల 22 న శ్రీ యం. అప్పారావు (అభ్యుదయ భావాలుగల రైతు) గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం మూడు రోజుల పాటు నిర్వహించబడినది. ప్రారంభోత్సవ సభకు శ్రీ జి. మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. గంగాధర్ పంచాయతీ సమితి బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి సయ్యద్ నియమతుల్లా శిక్షణశిబిరం లక్ష్యాలను ఆశయాలను వివరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి భారతదేశంలో స్వాతంత్ర్య మొచ్చిన తరువాత సాధించినప్రగతిని వివరించారు. లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ డిప్టీఆఫీసర్ శ్రీ కె.వి. సాగర్, ఎస్.ఇ.ఓ. శ్రీ జి. సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె ఎస్. మీనయ్య ప్రసంగించారు. శ్రీ యం. కృష్ణారెడ్డి (సర్పంచ్) అతిథులకు స్వాగతము చెప్పారు.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రతిఆటకు థియేటరు ప్రేక్షకులతో కిక్కిరిసిపోతున్నది.
మంచి అనక్తిని కలిగించే కుటుంబ కథావస్తువు.
రఘురామ్ ఫిల్మ్సు :
తండ్రులు కొడుకులు
(తెలుగు)

తా: కృష్ణకుమారి, శాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నటి "శారద"
నిర్మాత మరియు దర్శకుడు: హేమాంబరధరరావు.
సంగీతం: టి. చలపతిరావు.
అసోసియేట్ ప్రొడ్యూసర్: అట్లూరి పూర్ణచంద్రరావు
కెమెరా: పి. నాగేశ్వరరావు
కథ మరియు సంభాషణలు:- కె. ప్రత్యగాత్మ.
దీపక్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్
రెండు థియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9 30.
ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.
శాంప్లి మెంటరీలు చెల్లనేరవు.
—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం డిసెంబరు 3

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, (విజయవాడనుండిరిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 'అమరవాణి' (విజయవాడనుండిరిలే), 7-45 మీరా ఉదయవర్: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ఫ్‌ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకేలియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానము 12-35 చిత్ర జగత్, 1-00 రంగవల్లి, 1-40 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 గురుదేవుల సన్నిధిని గోష్ఠి (విశ్వభారతి పాత విద్యార్థులు), 4-00 క్రికెట్ వ్యాఖ్యానం, 5-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" రాయల యుగము నాటక, రచన: విశ్వనాథ సత్యనారాయణ, లలిత సంగీతం, 7-00 తె-వా, 7-15 కన్నడ లోతలకు 7-30 నాటిక (హిందీ) 8-00 చిత్రసీమ, 8-30 మీరా ఉదయవర్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో, 9-45 మీరా ఉదయవర్: ఖయాల్, 10-00 వాద్య బృందం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

(ప్రసారము 1 తరువాయి)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 పద్మా గోపాల కృష్ణన్, వి. బి. కనకదుర్గ: వయొలిన్ పుచ్చా సుబ్బారావు మృదంగము, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 హైద్రాబాద్ ఎ వలె, 12-10 శాస్త్రీయ సంగీతం, 12-20 హైదరాబాద్ ఎ వలె, 5-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము. 7-30 పద్మాగోపాలకృష్ణన్ 8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-15 రాగలక్షణం: అరభి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 ఆంధ్రవాఙ్మయ చరిత్ర హేతువాద యుగము, రూపకము, రచన: విశ్వనాథ సత్యనారాయణ, నిర్వహణ: టి. గోపీచంద్, సంగీతం: ఎమ్. జె. రావు, 10-15 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని. 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె.వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి. 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలపెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానము 12-35 పి, భువనేశ్వరరావు: వీణ, 1-00 అలీఅక్బర్ ఖాన్: సరోద్, 1-30 లలిత సంగీతం: పి.సూర్యారావు.1-50 తె-వా, క్రికెట్ వ్యాఖ్యానం, 3-00 కదంబకార్యక్రమము, 4 00 క్రికెట్ వ్యాఖ్యానం, 5-05 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 కల్పలత - 8-00 నాళం వనజాగుప్త, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, పి. సూర్యారావు, 9.30 ఢిల్లీ నుండి రిలే, 9-45 ఆంధ్ర వాఙ్మయ చరిత్ర హేతువాద యుగము రూపకము, (హైద్రాబాద్ నుండి రిలే), 10-15 పి. భువనేశ్వరరావు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

లాలా అచింత్ రాం ఎమ్. పి. మృతి

న్యూఢిల్లీ, డిసెం 1

లాలా అచింత్ రాం ఎమ్. పి. (పంజాబ్) గత రాత్రి తన న్యూఢిల్లీ నివాసగృహంలో హృద్రోగంవల్ల మరణించారు, మరణ సమయానికి వారి వయస్సు 66 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, యిద్దరు కుమార్తెలున్నారు. నేడు లోకసభ సంతాపసూచకంగా వాయిదా వేయబడింది.

సర్వీసుల్లో తెలుగు పైపిస్టుల సమస్య

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావన

హైదరాబాదు, డిసెం 1

తెలుగు పైపిస్టులు, సంక్షిప్త లేఖకులు చాలినంతమంది లేరన్న సంగతి ప్రభుత్వ దృష్టిలోకి యిటీవలి సంవత్సరాలలో యెవరూ తీసుకురాలేదని ముఖ్యమంత్రి బదులు సమాచార ప్రణాళికలశాఖలమంత్రి శ్రీ పీదతల రంగారెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. రాజగోపాల్ నాయుడుప్రశ్నకు ఇచ్చిన జవాబులో పేర్కొన్నారు.

కీబోర్డువ్యవహారం ఖరారైతే తెలుగు పైపురైటర్లు (పైపుయంత్రాలు) లభించినప్పుడు ప్రభుత్వమునకు చెందిన వివిధ కార్యాలయాలలో పనిచేసే ఇంగ్లీషు పైపిస్టులకు తెలుగు పైపురైటింగులో శిక్షణయిప్పించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిందని ఆయనచెప్పి ప్రస్తుతం తెలుగు పైపిస్టులు, తెలుగు సంక్షిప్త లేఖకులు కొరతగా వున్నారనడానికవకాశం లేదని స్పష్టంచేశారు.

రాష్ట్రంలో నిర్వహించబడే పబ్లిక్ సర్వీసుకమిషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులుపరీక్షలప్రశ్నలకు ఆంగ్లంలో గాని తెలుగులోగానిజవాబులువ్రాయుటకు అనుమతి యివ్వాలన్న ప్రతిపాదనలేవీ ప్రభుత్వ దృష్టిలో లేవని ప్రణాళికలమంత్రి శ్రీ స్వర్ణవేమయ్య అడిగిన మరోప్రశ్నకు యిచ్చిన సమాధానములో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసు కమిషన్ జరిపే పోటీపరీక్షలకు కూర్చొనే అభ్యర్థులకొరకు నిర్దేశింపబడ్డ నిబంధనలు, ఆదేశాల ప్రకారము కొన్ని ప్రశ్నపత్రాలలో కొన్నింటికి ఇంగ్లీషులోను మరి కొన్నింటికి వారుకోరుకొనే తెలుగు ఉర్దూ మొదలైనభాషలలో జవాబులువ్రాయాలని సూచించబడినది. అమలులోవున్నయీ నిబంధనలు ఆదేశాల ప్రకారం భారత యూనియన్‌కుచెందిన అభ్యర్థులంతా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించేపోటీ పరీక్షలకు హాజరై రాష్ట్రంలోని ప్రభుత్వానికి చెందిన యేపదవినైనా అపేక్షించదానికి పోటీ పడవచ్చును. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను తెలుగులోనోలేక యింగ్లీషులోనో ప్రశ్న పత్రాలకు జవాబులు వ్రాయుటకు అనుమతించే ప్రతిపాదన యేమీలేదని అది సాధ్యం కాదన్నారాయన.

మెదక్ జిల్లాలో తక్కావీ అప్పుల ప్రస్తక్తి

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి శ్రీనివమాణయ్య ప్రశ్నకు యిచ్చిన సమాధానములో 1960-61 సంవత్సరంలో మెదక్ జిల్లాకు చెందిన 8 తాలూకాలకు రూ. 2,17,635 లు మొత్తం తక్కావీ ఋణముగా మంజూరు చేయబడిందని తక్కావీ అప్పులు కావాలన్న దరఖాస్తులు 1445 ప్రభుత్వానికి అందాయని వాటిలో 805 తిరస్కరించబడ్డాయన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్

శ్రీ కె. రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు పబ్లిక్ వర్క్సు మంత్రి స్థానే శ్రీ పీదతల రంగారెడ్డి యిచ్చిన జవాబులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై నిర్మిస్తున్న "లెఫ్ట్‌బ్రిడ్జి" కట్టడపు పని నిలుపుదల చేయబడినదన్న సంగతినిజం కాదని దీనిని నిర్మించుటకై 1961 మే నెల ఆఖరు నాటికి రూ. 1.14 లక్షలు వెచ్చించబడ్డాయన్నారు.

శ్రీ బి. శంకరయ్య అడిగిన మరో ప్రశ్నకు ఆయన చెప్పిన జవాబులో నాగార్జునసాగర్ డామ్‌ను నిర్మించుటకై వేయబడ్డ అంచనాలలో దాని లెవెల్‌తో కలుపుకొని 525 అ॥లు అని కుడికాలువ మొదలయ్యేచోట 27 అడుగుల పరిధిలో ఒక సొరంగం త్రవ్వకం జరగాలని పేర్కొనబడిందన్నారు. ఈ త్రవ్వకం పనికైపొమ్ము మంజూరైనదని యిది నిర్మాణదశలో వున్నదని ప్రణాళికల మంత్రిచెప్పారు.

బస్సుడిపోల సిబ్బందికి గృహవసతి

రాష్ట్రంలో 14 ఆర్.టి.సి. బస్సు డిపోలుపున్నాయని వాటిలోపనిచేసే సిబ్బందికి గృహవసతికల్పించబడిందని విద్యరవాణాశాఖల మంత్రి శ్రీ ఎస్. వి. పి. పట్టాభి రామారావు శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రశ్నకు బదులు చెప్పారు. రోడ్డురవాణాసంస్థ 5 డిపోలలో ఆదనపు గృహాలను, మరో 8 డిపోలలో సిబ్బందికి యిండ్లు నిర్మించ సంకల్పించిందని ఆయనతెలియచేశారు.

రాష్ట్రం మొత్తం మీద పంచాయతీలు యేర్పాటు చేయని గ్రామాలు 4 మాత్రం మిగిలి వున్నాయని స్వర్ణవేమయ్య అడిగిన ప్రశ్నకు ప్రణాళికల మంత్రియిచ్చిన సమాధానములో పేర్కొన్నారు. వీటి విషయములో విజయవాడలోని సెంట్రల్ రేంజికి చెందిన స్థానిక స్వపరిపాలన శాఖకు చెందిన రీజినల్ యిన్‌స్పెక్టర్ కృషి చేసి మూడు గ్రామాలలో పంచాయతీలను యేర్పాటు చేశారన్నారు. వీటిలో మిగిలివున్న కల్యకుంట గ్రామం నంగారెడ్డి మున్సిపాలిటీలో చేర్చే ప్రతిపాదన పరిశీలనలో వున్నదని ఆయన వివరించారు.

ఫ్లేం పత్రికపై ప్రివిలేజి కేసు విరమణ

ఢిల్లీనుండి వెల్వడే "ఫ్లేం" పత్రిక సంపాదకుడు, దాని స్థానిక విలేఖరి తనకు లిఖిత పూర్వకంగా క్షమాపణ కోరుతూ పత్రాలు అందజేసినందున ఆ పత్రికపై ప్రివిలేజి కేసును విరమించడానికి స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు సిఫార్సు చేశారు.

తరువాత మంత్రులు తమ తమ బిల్లుల్ని సభలో ప్రతిపాదించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు పరిశీలనకు ప్రతిపక్ష సభ్యులు వ్యవధి కోరగా సభ రేపుఉదయానికివాయిదా పడింది.

పడుపువృత్తినిర్మూలనకు సాంఘిక కార్యకర్తలు ముందుకు రావాలి

చట్టాలు రూపొందించినంత మాత్రాన లాభంలేదని హోం కార్యదర్శి వివరణ

హైదరాబాదు, డిసెం 1

నైతిక, సాంఘిక హైజిన్ అసోసియేషన్ అధ్వర్యమున నిర్వహింపబడుచున్న సదస్సు, శిక్షణ శిబిరం రెండవ రోజు సమావేశానికి హోంశాఖకార్యదర్శి శ్రీ ఐ. రాంచందర్ రావు అధ్యక్షత వహించారు.

"చట్టములను రూపొందించి పడుపు వృత్తిని నిర్మూలించుట సాధ్యముకానిది. సాంఘిక కార్యకర్తలు అధికసంఖ్యలో ముందుకువచ్చి పతితలమ నూతన జీవితాన్నారంభించుటకు ప్రోత్సహించాలి. పతితస్త్రీలను పునరుద్ధరించి జీవనోపాధి కల్పించాలి." అని శ్రీ రాంచందర్ రావు అధ్యక్షోపన్యాసములో కోరారు.

కుమారి కాంగా, శ్రీ టి. రాజేశ్వరరావు, సుబ్బయ్య యీ సందర్భమున ఉపన్యసించారు.

భారతీయ సాంఘిక సేవా సంఘ కార్యకర్తలతోసహా మొత్తం 40 మంది సాంఘిక కార్యకర్తలు మొన్న నగరంలోని నట్టువక త్తెల స్థలాలను పరిశీలించారు, లైసెన్సుపొంది నృత్యసంగీతాలతో ప్రజలకు విడోదాన్ని ఒనగూర్చు వీరి స్థలాలను పరిశీలించేందుకై యీ కార్యక్రమాన్ని నైతిక, సాంఘిక హైజిన్ అసోసియేషన్ యేర్పాటు చేసింది. ఆ స్థలాలను తిలకించుటకు మొన్న వెళ్ళినవారిలో పురుషులకన్నా స్త్రీలే అధికం.

9 మంది పడుపుస్త్రీల అరెస్టు

చార్‌మినారు ప్రాంత పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీరాజేశ్వర్ కొందరుజవానులతోకూడి మొన్న కొన్నిపడుపుగృహాలపై దాడిజరిపి మొత్తము 9 మందిని పడుపువృత్తి చట్టంక్రింద అరెస్టు చేశారు. లా అండ్ ఆర్డర్ డిప్యూటీపోలీస్ కమిష్నరు ఉత్తర్వుపై యీ దాడి జరుపబడింది.

'డీలక్సు'స్థానే ఎక్సు ప్రెస్ బస్సుసర్వీసు

హైద్రాబాదు - వరంగల్ మధ్య నిన్న ప్రారంభం

హైదరాబాద్, డిసెం 1

హైద్రాబాదు - వరంగల్ నగరాల మధ్య ఎక్సుప్రెస్‌బస్సు సర్వీసును యీ నెల 1 వ తేదీ (నిన్నటి) నుంచి రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఏర్పాటు చేసినది. ఇంతకుపూర్వం ఈ రెండునగరాల మధ్య నిర్వహించబడుచున్న డీలక్సు బస్సు స్థానే ఎక్సుప్రెస్ బస్సు సర్వీసు యేర్పాటుచేయబడినది. కొత్త యేర్పాటు చేసిన ఎక్సుప్రెస్ బస్సు రాణిగంజ్, సికింద్రాబాదు రైల్వే స్టేషన్, భువనగిరి, ఆలేరు, జనగామ, ఘనపురం, కాజీపేట, హనుమకొండ, లందు అగుతుంది. ఈ బస్సు హైద్రాబాదునుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి 10-30 గంటలకు వరంగలు చేరుతుంది. వరంగల్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి రాత్రి 8-30 గంటలకు హైద్రాబాదు వస్తుంది. హైద్రాబాదు - వరంగల్ నగరాలకు ఎక్సుప్రెస్ బస్సుపై వచ్చిపోయే ప్రతి ప్రయాణీకుని వద్ద రూ. 5 లు చార్జీ వసూలు చేయబడుతుంది.

హైద్రాబాద్ - వరంగల్ రోడ్డు మార్గంలో యీ ఎక్సుప్రెస్ బస్సు సర్వీసు ప్రవేశపెట్టినరోజు (యీ నెల 1 వ తేదీ) నుంచి హనుమకొండ- జనగామ పోవు బస్సులు జనగామ నుంచి ఉదయం 8 గంటలకు బదులు 7 గంటలకు బయలుదేరుతాయి.

నకిలీ వీసాలతో బ్రిటన్‌చేరిన పాక్ దేశస్తులు

లండన్ విమానాశ్రయంలో నిర్బంధం

లండన్, డిసెంబర్ 1

పాకిస్తాన్‌నుంచి వలసవచ్చిన 15 మందికి వారివద్ద తప్పుడుపాస్‌పోర్టులు (నకిలీ వీసాలు) వున్న కారణాన బ్రిటనులో ప్రవేశించుటకు అధికారులు అనుమతించలేదు. వీరిని నిన్న ఉదయం లండన్‌నుంచి బొంబాయికి బయలుదేరిన బోయింగ్ జెట్ విమానంలో తిప్పి పంపటం జరిగింది. ఈ 15మంది లండన్ విమానాశ్రయంలోనే తిరిగి పంపేవరకు నిర్బంధంలోవుంచబడ్డారు.

గర్హ్ముక్తేశ్వర్ రోడ్ వంతెనకు ప్రధానిచే ప్రారంభోత్సవం

గర్హ్ముక్తేశ్వర్, డిసెం 1

గర్హ్ముక్తేశ్వర్ సమీపాన గంగానదిపైని రోడ్ వంతెనకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న ప్రారంభోత్సవం జరిపారు గర్హ్ముక్తేశ్వర్ ఉత్తర భారతములోని పుణ్య క్షేత్రాలలో నొకటి. ఈ వంతెన ఉత్తరప్రదేశ్‌లోని అన్ని రోడ్డువంతెనల కన్నా పొడవైనది.

1961 క్రిస్టమస్ సెలవులలో కన్‌సెషనల్ రిటర్న్ టికెట్లు

1961 డిశంబర్ 15 వ తేదీ నుండి 1962 జనవరి 5 వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) సింగిల్ ప్రయాణపు చార్జీలకు 1¾ (ఒకటి కి పంతులు) లకు మొదటి, రెండవ, మూడవ తరగతులకు, 240 కిలోమీటర్లకు లేక ఎక్కువ దూరమునకు చార్జీ చేయబడ